మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 171 | శనివారం 27- 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028




విద్యావ్యవస్థలో మార్పు మీరే తేవాలి:



## రాహుల్ గాంధీపై 'మిస్సింగ్' పోస్టర్లు...



రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలే లక్ష్యంగా బీజేపీ విమర్శలు

'లాపతా రాహుల్' పేరుతో సామాజిక మాధ్యమాల్లో పోస్టర్లతో క్యాంపెయిన్

రాహుల్ టూర్ల ఖర్చుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న కమలదళం

రాహుల్ ప్రపంచస్థాయి నాయకుడని కాంగ్రెస్ కౌంటర్

# 'ఫీ'జులుం..




- ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజుల వసూళ్లు
- చిన్న తరగతులకూ రూ. వేలల్లో వసూళ్లు
- యథేచ్ఛగా యూనిఫాం, పుస్తకాల అమ్మకాలు
- భారంగా మారుతున్న పిల్లల చదువులు
- తల పట్టుకుంటున్న తల్లిదండ్రులు

జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ చిరుద్యోగి. తనకొచ్చిన రూ. 12 వేల ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఈ ఏడాది అతని పిల్లలు 3వ, 5వ తరగతులకు వస్తున్నారు. వారి భవిష్యత్తు బాగుంటుందని పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చేర్పించాడు. అక్కడ ఫీజులే ఒకరికి రూ. 25 వేలు, మరొకరికి రూ. 20 వేలు. ఇవి కాక పుస్తకాలు, యూనిఫాం, షూ, టై, నోటు పుస్తకాలు, రవాణా వంటివన్నీ లెక్క వేసుకుంటే ఇద్దరికీ కలిపి రూ. అర లక్షపైగా అవుతోంది.

## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే



ఈ మహమ్మారిని తరిమి కొట్టడంలో కలసి రండి

ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

సమాజాన్ని నాశనం చేస్తున్న డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశాన్ని ఇచ్చారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల మహమ్మారి కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారి కుటుంబాలతో పాటూ మొత్తం సమాజాన్నే నాశనం చేస్తుందన్నారు.

## అయోధ్య రామ జన్మభూమి విరాళాల సేకరణలో

# రూ. 200 కోట్ల అవినీతి జరిగింది



యోగి ఆదిత్యనాథ్ సీఎం పదవికి రాజీనామా చేయాలని చామల డిమాండ్

విరాళాల సొమ్ముతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని మండిపాటు

మమత, థాకరేలకు చెందిన ఎంపీలను ఈ సొమ్ముతోనే కొనుగోలు చేశారని ఆరోపణ

అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ విరాళాల సేకరణలో ఏకంగా రూ. 200 కోట్ల భారీ అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పినప్పటికీ... యూపీ సిట్ పోలీసులు ఆయన సొంత మనుషులనే అరెస్ట్ చేశారని తెలిపారు.

## దేశంలో 'ఈజీ కనెక్ట్' ప్రారంభం..

వారణాసి నుంచి తొలి 'ఈజీ కనెక్ట్' విమాన సర్వీస్ ప్రారంభం

టైర్-2, టైర్-3 నగరాల నుంచి అంతర్జాతీయ ప్రయాణాలు సులభతరం

బయలుదేరే విమానాశ్రయంలోనే ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ పూర్తి

భారత్‌ను గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మార్చడమే లక్ష్యమన్న కేంద్రం

కొత్త విధానంతో భారీగా ఉద్యోగాలు, ఆర్థిక ప్రగతి అంచనా



## ఆర్ఎస్ ప్రవీణ్ హత్యకు ప్రభుత్వం కుట్ర పన్నుతోంది



ప్రవీణ్ కుమార్ భద్రతను ప్రభుత్వం కావాలనే తగ్గించిందన్న శ్రీనివాస్ గౌడ్

భద్రతను తగ్గించాలని ఇంటెలిజెన్స్ నివేదిక ఇచ్చిందా అని ప్రశ్న

ఆయనకు ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరిక

బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను హతమార్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందంటూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు.

# జగన్ బంగీ జంప్..

జగన్ బంగీ జంప్‌పై కేటీఆర్ సరదా వ్యాఖ్యలు

బంగీ జంప్ అంటే తనకు భయమని వెల్లడి

కలిసినప్పుడు జగన్‌ను అడుగుతానన్న కేటీఆర్

కేసీఆర్ మౌనాన్ని గోడకు వేలాడుతున్న తుపాకీతో పోల్చిన కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ఉద్దేశించి చేసిన సరదా వ్యాఖ్యలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి. ఒక టెలివిజన్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ మాట్లాడుతూ, గతంలో జగన్ చేసిన బంగీ జంప్ గురించి ప్రస్తావించారు. తనకు సాహసకృత్యాలంటే ఇష్టమని, భవిష్యత్తులో స్కైడైవింగ్ చేయాలని ఉందని, అయితే బంగీ జంప్ అంటే మాత్రం ఎంతో భయమని ఆయన వెల్లడించారు.కేవలం ఒకే తాడుపై ఆధారపడి కిందకు దూకడం చాలా భయానకంగా అనిపిస్తుందని



# డ్రగ్స్ వద్దు బ్రో..!



# దేశంలో 'ఈజీ కనెక్ట్' ప్రారంభం..

టైర్-2, టైర్-3 నగరాల నుంచి అంతర్జాతీయ ప్రయాణాలు చేసే వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. విదేశాలకు వెళ్లే ప్రయాణికుల కోసం నూతన విధానంలో భాగంగా 'ఈజీ కనెక్ట్' విమాన సేవలను ప్రారంభించింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శుక్రవారం వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి తొలి సర్వీస్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ కొత్త విధానంతో... ఇకపై చిన్న నగరాల నుంచి విదేశాలకు వెళ్లే ప్రయాణికులు తాము బయలుదేరే విమానాశ్రయంలోనే చెక్-ఇన్, ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ వంటి లాంఛనాలన్నీ పూర్తి చేసుకోవచ్చు. ఉదాహరణకు, వారణాసిలో అంతర్జాతీయ ప్రయాణం మొదలుపెట్టే వారు అక్కడే అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసి, దేశీయ విమానంలో ఢిల్లీ వంటి ఇంటర్నేషనల్ హబ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఎలాంటి తనిఖీలు లేకుండా నేరుగా అంతర్జాతీయ విమానం ఎక్కవచ్చు.ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమాన ప్రయాణాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, భారత విమానయాన రంగాన్ని ప్రపంచంలోనే పోటీపడేలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. "భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా, స్వయం సమృద్ధి కలిగిన ఏవియేషన్ రంగాన్ని నిర్మించడంలో ఇది ఒక కీలక ముందడుగు" అని ఆయన తెలిపారు. ఈ 'ఈజీ కనెక్ట్' వ్యూహంతో 2030 నాటికి భారత్‌ను ప్రయాణికులకు ప్రాధాన్య ఏవియేషన్ హబ్‌గా, 2047 నాటికి గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మార్చాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధానం వల్ల పర్యాటకం, వాణిజ్యం, పెట్టుబడులు పెరిగి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీని ద్వారా 2030 నాటికి దాదాపు 4 లక్షల ఉద్యోగాలు, 30 బిలియన్ డాలర్ల అదనపు జీడీపీ సమకూరుతుందని అంచనా.

## అయోధ్య రామ జన్మభూమి విరాళాల సేకరణలో రూ. 200 కోట్ల అవినీతి జరిగింది: ఎంపీ చామల

కేవలం చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలను పదవుల నుంచి తప్పించి బీజేపీ చేతులు దులుపుకుంటే సరిపోదని, ఈ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా ప్రజల సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని, దేవుడి కోసం సేకరించిన విరాళాల సొమ్ముతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని చామల మండిపడ్డారు. బెంగాల్‌లో మమతా బెనర్జీకి చెందిన 20 మంది ఎంపీలను, మహారాష్ట్రలో ఉద్ధవ్ థాక్రేకు చెందిన ఆరుగురు ఎంపీలను ఒక్కొక్కరికీ రూ. 75 కోట్లు ఇచ్చి కొనుగోలు చేయడానికి ఈ రాముడి సొమ్మునే వాడారంటూ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కాపాడారని... ఇప్పుడు చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలను కేవలం పదవుల నుంచి తప్పిస్తే సరిపోదని అన్నారు.

# జగన్ బంగీ జంప్..

ప్రస్తావించారు. తనకు సాహసకృత్యాలంటే ఇష్టమని, భవిష్యత్తులో స్కైడైవింగ్ చేయాలని ఉందని, అయితే బంగీ జంప్ అంటే మాత్రం ఎంతో భయమని ఆయన వెల్లడించారు.కేవలం ఒకే తాడుపై ఆధారపడి కిందకు దూకడం చాలా భయానకంగా అనిపిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే జగన్ చేసిన బంగీ జంప్ అంశాన్ని గుర్తుచేసుకుంటూ, "అది జగన్‌కు ఎలా సాధ్యమైందో నాకు అర్థం కావడం లేదు. ఆయన్ను కలిసినప్పుడు దీని గురించి తప్పకుండా అడుగుతాను" అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ప్యారాచూట్ సహాయంతో చేసే స్కై డైవింగ్ కంటే బంగీ జంప్ క్లిష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే ఇంటర్వ్యూలో తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవలి మౌనంపై కూడా కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ మౌనాన్ని "గోడకు వేలాడుతున్న తుపాకీ"తో ఆయన పోల్చారు. సమయం వచ్చినప్పుడు అది తప్పకుండా గర్జిస్తుందని, ప్రస్తుతం ఆయన మార్గదర్శకత్వంలోనే తామంతా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి సందర్భంలోనూ నాయకుడు ముందుండాల్సిన అవసరం లేదని, అసలైన నాయకుడు వెనుక ఉండి నడిపిస్తారని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో..!

### ఆరోగ్యం నాశనం, కుటుంబాలూ విచ్ఛిన్నం

### మాదకద్రవ్యాలపై సమష్టిగా పోరాడుదాం

### విస్తృతమైన ప్రచారంతో మహమ్మారి

### నుంచి యువతను కాపాడుకుందాం

### దీనికి ప్రజలంతా సహకరించాలి

### సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పిలుపు

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. అటు డ్రగ్స్ రవాణాను కట్టడి చేయడంతో పాటు.. ఇటు మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం చేస్తోంది. 'డ్రగ్స్ వద్దు బ్రో..' అంటూ యువత, ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. డ్రగ్స్ అక్రమ రవాణాపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, 'డ్రగ్స్ వద్దు బ్రో' ప్రచారానికి ప్రజలంతా సహకరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. నిశ్శబ్దంగా ఆరోగ్యాన్ని నాశనం చేయడంతో పాటు కుటుంబాలనూ విచ్ఛిన్నం చేసే డ్రగ్స్‌పై సమష్టిగా పోరాడుదామని, మన యువతను కాపాడుకుందామని డిప్యూటీ సీఎం ప్రజలకు పిలుపునిచ్చారు. డ్రగ్స్‌పై పోరాటం అంటే యువత భవిష్యత్తును కాపాడడమేనని సీఎం చంద్రబాబు తన ఎక్స్ పోస్టులో అన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణాదారులను చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. అదే సమయంలో డ్రగ్స్ మహమ్మారి బారిన పడ్డ వారికి అన్నివిధాలా సహాయం అందించి సాధారణ జీవితంలోకి తీసుకువస్తామని, వారికి గౌరవప్రదమైన పునరావాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్‌కు చోటు లేదన్నారు.

**డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం: పవన్** మాదకద్రవ్యాలు వ్యక్తిగత సమస్య మాత్రమే కాదని, మన సమాజ పునాదులను బలహీనపరచగల ఒక తీవ్రమైన సామాజిక సవాల్ అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. యువత క్రమశిక్షణ, గౌరవం, అర్థవంతమైన జీవితం వైపు నడిచేలా మార్గనిర్దేశం చేసే మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించే ప్రయత్నాలకు తన మద్దతును పునరుద్ఘాటిస్తున్నట్లు తెలిపారు. విద్య, క్రీడలు, సాంస్కృతిక విలువలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాల ద్వారా వారిని సరైన దిశలో నడిపించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన, నివారణ, పునరావాసం, కఠినమైన చర్యలను బలోపేతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంస్థలు అందరూ డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ డ్రగ్స్ ముప్పు నుంచి యువతను కాపాడేందుకు సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## తెలంగాణ రిజర్వేషన్లను కాపాడాల్సిందే

తెలంగాణ రిజర్వేషన్లను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని బిఆర్ఎస్ నేత జి .దేవీప్రసాద్ అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే మరోసారి ముల్కీ ఉద్యమం వచ్చే అవకాశముందని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత భుజంగ రావు , టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ , బీసీ కమిషన్ మాజీ సభ్యురాలు ఉపేంద్ర చారితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ కొత్తకొత్త నిబంధనలు తీసుకు రావడం వల్ల తెలంగాణ యువతకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. 3 యేండ్లు తెలంగాణ రాష్ట్రంలో బీటెక్ ః బిఃఇఠ చదివితే స్థానికులు ఎలా అవుతారని ప్రశ్నించారు. తెలంగాణలో బీటె క్పూర్తి చేసిన ఇతర రాష్ట్రాల వారు మొత్తం స్థానికులుగానే భావించాల్సి వస్తుందని వెల్లడించారు. ఆంధ్రా ప్రాంతానికి చెందిన పల్లా నిషాంత్ కేసు తెలంగాణ వారికి అన్యాయం జరుగుతుందన్నారు. తీర్పు ఇచ్చిన జడ్జిని తప్పు పట్టడం లేదని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ సరైన వాదనలు వినిపించడంలో విఫలం చెందడం వల్లే సమస్య వస్తుందని వివరించారు. సాంకేతక సమస్యలతో ఆదిలాబాద్ కొమరం భీం జిల్లా లాంటి ప్రాంతాల నిరుద్యోగులు ఉద్యోగాలు పొందలేక పోయారని వెల్లడించారు.

# దలైలామా కోసం 140 కిలోమీటర్లు గుర్రాలపై!

స్వాతంత్ర్య ప్రదాతలు, గణతంత్ర రాజ్య వ్యవస్థాపకులు అయిన మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ, డాక్టర్ అంబేడ్కర్, సర్దార్ పటేల్ మొదలైన మహోన్నతుల జనన, మరణ తేదీలను మనం మరచిపోము. ఆ సందర్భాలలో ఆ మహనీయులను సంస్మరించుకుని స్ఫూర్తి పొందుతున్నాం, నివాళులర్పించి కర్తవ్యోన్ముఖులమవుతున్నాం. ఆ మహానుభావుల వలే ప్రసిద్ధులు కాని, అయితే జాతి నిర్మాణానికి ప్రశస్త సేవలు అందించిన సముదాత్తులకు సంబంధించిన ముఖ్యమైన వార్షికోత్సవాలను విస్మరిస్తున్నాం. భారత రిపబ్లిక్ సంస్థాపక భావాలను తన విధ్యుక్త ధర్మ నిర్వహణలో సంపూర్ణంగా ప్రతిబింబింపజేసిన ఒక పాలనాదక్షుడి శత జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు ఈ కాలమ్‌ను ఉద్దేశించాను. ఆ అనుపమేయ దేశభక్తుడు హర్‌మందర్ సింగ్. నేడు (జూన్ 27) ఆయన శతజయంతి. జాతి నిర్మాణంలో ఒక సాహస ప్రయోగమైన 'ఇండియన్ ఫ్రాంటియర్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్' (ఐఎఫ్ఏఎస్)కు చెందిన ప్రముఖ అధికారి. ఒక ప్రత్యేక లక్ష్యం కోసం ఏర్పడి విశిష్ట సేవలు అందించిన సర్వీస్ అది. ప్రస్తుతం ఉనికిలో లేని ఆ సర్వీస్ గురించి ఈ తరం వారికి దాదాపుగా ఏమీ తెలియదనే చెప్పవచ్చు. అయితే ఐఎఫ్ఏఎస్ గురించి ప్రజలకు మరింత మెరుగైన అవగాహన కల్పించాల్సిన అవసరమున్నది. ఇండియన్ ఫ్రాంటియర్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ గురించి నేను మొట్టమొదట 1990ల తొలినాళ్లలో విన్నాను. మానవశాస్త్రవేత్త వెరియర్ ఎల్విన్ (19021964) జీవిత చరిత్ర రచనా కృషిలో నేను తలమునకలై ఉన్న రోజులవి. ఎల్విన్ బ్రిటిష్ జాతీయుడు. మధ్య భారతదేశంలోని ఆదివాసీల మధ్య రెండున్నర దశాబ్దాల పాటు నివసించాడు. ఆ ఆదివాసీల చరిత్ర, సంస్కృతి గురించి విస్తృతంగా రాశాడు. అంతకంటే ముఖ్యంగా వారి సమస్యలపై సమగ్ర అవగాహన ఉన్న మానవశాస్త్ర విజ్ఞాని. స్వాతంత్ర్యానంతరం ఆయన భారత పౌరసత్వాన్ని స్వీకరించారు. 1954లో నార్త్ ఈస్టర్న్ ఫ్రాంటియర్ ఏజెన్సీ (నీఫా) ఆదివాసీ వ్యవహారాలపై సలహాదారుగా నియమితులయ్యారు (ప్రస్తుత అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రమే నాటి నీఫా).ఐఎఫ్ఏఎస్ అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వడంలో మిష్మి ఆదివాసీ విద్యావంతుడు ఒకరు తనకు చెప్పిన మాటలను ఎల్విన్ సదా మనసులో ఉంచుకున్నారు. ఆ మిష్మి గిరిజనుడు ఎల్విన్‌ను ఇలా సూటిగా, స్పష్టంగా హెచ్చరించారు: 'గుర్తుంచుకోండి, సంస్కృతిపరంగా చూసినా, జాతిపరంగా చూసినా మేము భారతీయులం కాబోము. మా సంస్కృతిని, మతాన్ని తక్కువ చూపు చూసే, అసలు మమ్ములను తోటి మనుషులుగా గుర్తించని అధికారులను మా వ్యవహారాల నిర్వహణకు పంపితే కొద్ది సంవత్సరాలలోనే మేము మీకు నిశ్చితంగా వ్యతిరేకులమవుతాము'. ఐఎఫ్ఏఎస్ అధికారులు తమ విధులను నిర్వహిస్తున్న తీరుతెన్నులను ప్రధాని నెహ్రూ విశేష శ్రద్ధాసక్తులతో పర్యవేక్షిస్తుండేవారు. నెహ్రూ వారికి చెప్పిన మాటలను ఒక అధికారి ఇలా గుర్తుచేసుకున్నారు: 'సిబ్బంది జాతీయ పతాక వెంట వెళ్లాలి. టైప్ రైటర్లు ఆ తరువాత వస్తాయి'. నిగూఢంగా ఉన్న ఈ గంభీరమైన మాటల అర్థం ఇది: 'ప్రజలే ప్రథమం. అధికారిక ప్రభుత్వ వ్యవస్థలను ప్రవేశపెట్టే ముందు పాలనా సిబ్బంది ప్రజల గౌరవాన్ని, స్నేహాన్ని సంపాదించుకోవాలి. స్థానికులతో సత్సంబంధాలను ఏర్పరచుకున్న తరువాతే అధికారిక ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి క్రమబద్ధమైన పాలననందించాలి'. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ అధికారుల వలే కాకుండా ఐఎఫ్ఏఎస్ అధికారులు లోతట్టు ప్రాంతాలకు సైతం వెళ్లేవారు. సాయుధ అంగరక్షకులు లేకుండా, తరచూ భార్యలతో కలిసి వెళ్లేవారు. ఈ వ్యవహారశైలి, స్థానికులతో సౌహార్దత, సాన్నిహిత్యం పెంపొందించుకునేందుకు విశేషంగా తోడ్పడింది. ఎల్విన్ జీవితచరిత్ర రచనకై నా పరిశోధనా వ్యాసంగాలలో భాగంగా విశ్రాంత జీవనంలో ఉన్న ఐఎఫ్ఏఎస్ అధికారులు కొంత మందిని ఇంటర్వ్యూ చేశాను. తొలుత హర్‌మందర్ సింగ్, ఆ తరువాత రషీద్ యూసఫ్ అలీ, ఆర్ఎన్ఎన్ హల్దిపర్, టీఎస్ మూర్తి, ఎన్‌డీ జయాళ్‌తో వివిధ విషయాల గురించి మాట్లాడాను. ప్రతి ఒక్కరూ నీఫాలో తమ ఉద్యోగ కాలపు అనుభవాల గురించి ఉత్సాహంగా మాట్లాడారు. మారుమూల ప్రాంతాలకు వెళ్లి బయటి ప్రపంచం అంతగా తెలియని ఆదివాసులతో సంబంధాలు నెలకొల్పుకుని వారి విశ్వాసాన్ని ఎలా చూరగొన్నదీ సంవేదనశీలతతో వివరించారు.పథ నిర్దేశక పాలన నందించిన ఐఎఫ్ఏఎస్ అధికారులలో ఒకరైన బాబ్ ఖథింగ్ పురాతన బౌద్ధ సంఘారామాల పట్టణమైన తవాంగ్‌ను భారతదేశ నియంత్రణలోకి తీసుకురావడంలో కీలకపాత్ర వహించారు. ఇండోటిబెటన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఎగువ శుభంసిరి లోయలోని ఆదివాసులతో సంబంధాలు ఏర్పరచుకున్న భారత ప్రభుత్వ అధికారులలో ఎస్ఎమ్ కృష్ణాత్రి ప్రప్రథముడు. నీఫాకు ఎల్విన్ నిర్దేశించిన, నెహ్రూ ఆమోదించిన పాలనా వ్యూహాలను సమర్థంగా, మానవీయంగా అమలుపరిచినవారుగా ఐఎఫ్ఏఎస్ అధికారులు గౌరవమన్ననలు పొందారు.భారత్ శరణు కోరిన దలైలామాను చైనా ఆక్రమిత టిబెట్ నుంచి మన దేశానికి సురక్షితంగా తీసుకురావడంలో హర్‌మందర్ సింగ్ కీలకపాత్ర వహించారు. ఆయన తన డైరీలో నమోదు చేసిన రోజువారీ విశేషాల ఆధారంగా రాణీసింగ్ తన 'ూఅ ాటటఱవితీ ఖఅఞ ఎఱం ఎశీశ్రీఱఅవం'లో భారత్‌కు దలైలామా పలాయన ప్రస్థానాన్ని విపులంగా వివరించారు. 1959లో దలైలామా భారత్‌లో ఆశ్రయం పొందాలని నిర్ణయించుకుని కామెంగ్ ఫ్రాంటియర్ డివిజన్‌లోకి ప్రవేశించారు. హర్‌మందర్ సింగ్ ఆ డివిజన్‌కు రాజకీయ అధికారి. అసిస్టెంట్ పొలిటికల్ ఆఫీసర్ టీఎస్ మూర్తి ఇండో టిబెటన్ సరిహద్దులో దలైలామాతో సౌహార్దపూర్వకంగా సమావేశమయ్యారు. కామెంగ్ ఫ్రాంటియర్ డివిజన్ ప్రధాన పరిపాలనా స్థావరమైన బొమ్డిలా నుంచి 140 కిలోమీటర్ల దూరంలో ఉన్న తవాంగ్ పట్టణానికి (ఆ రోజుల్లో ఆ హిమాలయ పొలిమేర ప్రాంతాల్లో మోటారు వాహనాలు ప్రయాణించగల రోడ్లు లేవు) గుర్రాలపై వెళ్లి దలైలామాను సాయుధ సంరక్షణతో ఆ బౌద్ధ క్షేత్రానికి తీసుకువచ్చి ఆయనకు, ఆయన పరివారానికి సకల సదుపాయాలు కల్పించే బాధ్యత నిర్వహించారు.తవాంగ్‌లో 6 ఏప్రిల్ 1959న దలైలామాకు ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పంపిన సందేశాన్ని హర్‌మందర్ సింగ్ చదివి విన్పించారు. ఆ చరిత్రాత్మక సందేశం: 'మీరు భారత్‌కు సురక్షితంగా చేరుకోవడాన్ని నేను, నా సహచరులు ఆహ్వానిస్తున్నాము. మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. మీరు, మీ కుటుంబం, మీ సహచరులు భారతదేశంలో నివసించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు మేము సంతోషిస్తాము. మిమ్ములను అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్ధలతో గౌరవించే భారతీయులు ఎప్పటిలాగే తమ సంప్రదాయ మర్యాదలను పరిపూర్ణంగా చూపుతారు'.తవాంగ్ నుంచి దలైలామా, ఆయన బృందాన్ని బొమ్డిలాకు హర్‌మందర్ సింగ్ తీసుకువెళ్లారు. టిబెటన్లు బుద్ధుడి అవతారంగా ఆరాధించే దలైలామా (అప్పటికి ఆయన తన తొలి ఇరవైలలో ఉన్నారు), భారత గణతంత్ర రాజ్య పౌర పాలకుడిగా విశిష్ట విధులు నిర్వర్తిస్తున్న హర్‌మందర్ సింగ్ (తన తొలి ముప్పైలలో ఉన్న యువ అధికారి) మార్గమధ్యంలో (ఒక దుబాసి సహకారంతో) సంభాషించుకున్నారు. ఆ మాటా మంతీలో ఒక స్నేహబంధం కుసుమించింది. మాతృభూమి నుంచి ప్రవాసానికి వచ్చి, ఆత్మీయ ప్రజలకు దూరమైన యువ ఆధ్యాత్మిక గురువు దలైలామా స్థితప్రజ్ఞత, ఆయన మాటల్లో నిండుగా వ్యక్తమైన ఆశావాదం గురించి తదనంతర కాలంలో హర్‌మందర్ సింగ్ ప్రగాఢ అనుభూతితో రాశారు. బౌద్ధ ఆధ్యాత్మిక రాజకీయ నాయకుడు, నికార్సయిన లౌకికవాద పౌర అధికారి మధ్య నెలకొన్న పరస్పర గౌరవాభిమానాలు హర్‌మందర్ జీవిత పర్యంతం వర్ధిల్లాయి. ఇండియన్ ఫ్రాంటియర్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌ను 1968లో రద్దు చేశారు. అయితే ఈ ప్రత్యేక సివిల్ సర్వెంట్లు తదనంతరం వివిధ కీలక బాధ్యతలు నిర్వహించి జాతి నిర్మాణంలో సమున్నత పాత్ర వహించారు. హర్‌మందర్ సింగ్ అండమాన్స్ అండ్ నికోబార్ చీఫ్ కమిషనర్ అయ్యారు. బాబ్ ఖథింగ్ బర్మాలో మన రాయబారిగా పనిచేశారు. ఆర్ఎన్ హల్దిపర్ కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్ అయ్యారు. కేసీ జొహొరె గోవా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అయ్యారు. మర్కొట్ రామ్మునీ నేపాల్, బంగ్లాదేశ్‌లో మన రాయబారిగా సేవలు అందించారు. నాగాలపై ఒక ఆసక్తికరమైన పుస్తకాన్ని కూడా ఆయన రాశారు.వెరియర్ ఎల్విన్ జీవిత చరిత్రలో నేను ఇలా రాశాను: 'ఐఎఫ్ఏఎస్ క్యాడర్ సమర్థులైన యువ అధికారులు, తమ విధ్యుక్త ధర్మాల నిర్వహణకు సంపూర్ణంగా అంకితమైనవారు... ఏ ప్రజల బాగోగులను చూసే బాధ్యతను ప్రభుత్వం తమకు అప్పగించిందో ఆ ప్రజలతో కలిసిమెలిసి జీవించేందుకు సిద్ధమైనవారు, అంతకంటే ముఖ్యంగా ఆ ప్రజల మాదిరిగా ఆలోచించినవారు. విశిష్ట గుణసంపన్నులైన ఈ అధికారులు భారత రాజకీయ చరిత్రలో అద్వితీయులు'. ఈ సేవావ్రతుల గురించి భారత్‌టిబెట్ సంబంధాల చరిత్రకారుడు క్లాడ్ అర్పి ఇలా రాశారు: 'ఐఎఫ్ఏఎస్‌లో చేరేందుకై తమ ఉజ్వల వృత్తి జీవితాలను త్యాగం చేసేందుకు వెనుకాడని ఉదాత్తులు ఈ అధికారులు. పాలనలో ఉత్కృష్ట ప్రమాణాలను నెలకొల్పినవారు. ఆ ప్రత్యేక సర్వీసు ఇప్పుడు లేనప్పటికీ ఆ అధికారులను ఈనాటి యువ ఐఏఎస్, ఐపీఎస్ క్యాడర్ ఆదర్శంగా తీసుకోవాలి. అరుణాచల్ ప్రదేశ్ నేడు ఇతర భారతీయ రాష్ట్రాలకు భిన్నంగా లేదు. ప్రభుత్వ వ్యవస్థల్లో అంతులేని అవినీతి తాండవమాడుతోంది. రాజకీయవేత్తలు, కాంట్రాక్టర్లు కుమ్మకై ప్రభుత్వ ఖజానాను దోచుకుంటున్నారు. ఆ హిమాలయ రాష్ట్రంలో పర్యావరణ విధ్వంసం మరింత వేగంగా జరుగుతోంది. అయితే అరుణాచల్ ప్రదేశ్‌లో ఇతర ఈశాన్య భారత రాష్ట్రాలలో వలే విచ్ఛిన్నకర తిరుగుబాటు కార్యకలాపాలు లేవు.

# 'ఫీ'జులుం..

తనకొచ్చే జీతం ఇంటి ఖర్చులకే సరిపోతుంది. పిల్లల భవిషత్తు కోసం అప్పుచేసేనా చదివించాల్సి వస్తుందని ఆ తండ్రి చెబుతున్నాడు. సారంగపూర్ మండలంలోని పెంబెట్ల గ్రామానికి చెందిన మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఓ రైతు కుమారుడు ఇటీవల తొమ్మిదో తరగతి పూర్తిచేశాడు. కుమారుడి భవిష్యత్తు బాగుంటుందని జగిత్యాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదోతరగతిలో చేర్పింద్దామని భావించాడు. అక్కడ ఫీజు, ఇతర ఖర్చులు ఏడాదికి సుమారు రూ. అర లక్షకు పైగా అవుతుందని చెప్పడంతో అవాక్కయ్యారు. పిల్లవాడి భవిష్యత్తును ఆలోచించి మరో మార్గం లేక, అప్పోసొప్పో చేసి ఎలాగైనా అక్కడే చదివించాలని నిర్ణయించుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చదివించాలంటే తల్లిదండ్రులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఒకటో తరగతికి కట్టే ఫీజులతో డిగ్రీ, పీజీ సైతం పూర్తిచేయవ చ్చని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూనిఫాంలు, పాఠ్య, రాత పుస్తకాలు, బ్యాగ్ తదితర సామగ్రి మొత్తం తమ పాటశాలలోనే కొనాలంటూ నిబంధనలు పెడుతూ కొన్ని యాజమాన్యాలు దోపిడీకి పాల్పడుతున్నాయి.

**నిబంధనలు బేఖాతరు..** జిల్లావ్యాప్తంగా 292 వివిధ ప్రైవేటు పాఠశాలలున్నాయి. జిల్లాలో సుమారు ఎనబై శాతం పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదు. కేవలం ఇరవై శాతం లోపు పాఠశాలలు మాత్రమే రూల్స్ పాటిస్తున్నాయి. జిల్లాలో ఇరవై శాతం మినహా మిగిలిన పాఠశాలల్లో ఆట స్థలం ఉండడం లేదు. ఆట స్థలం ఉన్నప్పటికీ పలు పాఠశాలల్లో పీఈటీలు ఉండడం లేదు. అనుమతుల సమయంలో బీఈడీ, పీజీ సర్టిఫికేట్లు ఉన్న వారిని చూపించి..అర్హత లేని వారితో పాఠాలు చెప్పిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాల వివరాలు, రికగ్నైజేషన్, రెన్యూవల్ సర్టిఫికేట్లు అందజేయకపోయినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**రెసిడెన్షియల్స్ నిర్వహణలో..** జిల్లాలో పలు ప్రైవేటు పాఠశాలలు ఎటువంటి అనుమతి లేకుండా హాస్టల్స్‌ను నిర్వహిస్తున్నాయి. హాస్టల్ పేరుతో అదనపు ఫీజులను గుంజుతున్నాయి. ప్రైవేటు హాస్టల్ నిర్వహణకు పలు ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు. ఎటువంటి సౌకర్యాలు లేని భవనాల్లో హాస్టల్స్ నిర్వహిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో ఒకటి, రెండు మినహా ఏ పాఠశాలకు రెసిడెన్షియల్ అనుమతి లేనట్లు తెలుస్తోంది. జిల్లావ్యాప్తంగా సుమారు 80 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలున్నట్లు అంచనా. నాణ్యమైన భోజనం, విద్యా, వైద్యం, రక్షణ తదితర వసతులను కల్పించాల్సి ఉన్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి.

**విద్యాహక్కు చట్టం అమలేదీ...** విద్యాహక్కు చట్టం సెక్షన-6 ప్రకారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన -11లో సూచించిన విధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసూలు చేయాలి. వసూలు చేసే ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన-12 ప్రకారం విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి 1ః20కి మించరాదు. ప్రతి పాఠశాలలో 25 శాతం సీట్లను ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మైనార్టీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్ బుక్స్, యూనిఫాం, బ్యాగులు, ఇతర స్టేషనరీ అమ్మరాదు. ఇవేవీ సక్రమంగా అమలు కావడం లేదన్న ఆరోపణలున్నాయి.

**ఫీజుల నియంత్రణ పట్టదా...** కార్పొరేటు, ప్రైవేటు విద్యాసంస్థలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థ అంటూ ఏమీ లేదు. దీంతో ఆయా విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులను వసూలు చేస్తూ పోతున్నాయి. భారీగా పెరిగిన ఫీజులతో సామాన్య ప్రజలకు విద్య అందని ద్రాక్షగా మారుతోంది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన, పశ్చిమబెంగాల్, పంజాబ్ సహా 15 రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తెచ్చాయి. తెలంగాణ కూడా ఇదే తరహా చట్టాలను తెస్తే తప్ప ఫీజుల నియంత్రణకు చెక్ పడే అవకాశం కనిపించడం లేదని విద్యార్థి సంఘాలు అంటున్నాయి.

**ఫీజులను నియంత్రించాలి..**

**- అడిగొప్పుల రజిని, గృహిణి, జగిత్యాల** ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూళ్లు చేయడం, ఇష్టారీతిగా పుస్తకాల విక్రయం తదితర వ్యవహారాల వల్ల మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తప్పడం లేదు. అధికారులు ఫీజులను నియంత్రించాలి. నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి.

**పాఠశాలల దోపిడీ అరికట్టాలి**

**- దొనికెల నవీన్, బీజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు** ప్రైవేటు పాఠశాలల దోపిడీని ప్రభుత్వం అరికట్టాలి. గతంలో పలు కమిటీల నియామకం చేసినప్పటికీ అమలు పట్టించుకోవడం లేదు. జిల్లాస్థాయిలో ఫీజుల నియంత్రణ కమిటీని ఏర్పాటుచేయాలి. పాఠశాలల్లో మౌలికవసతులు, అర్హులైన ఉపాధ్యాయులు, గ్రంథాలయం, ఆటస్థలం నిబంధనల ప్రకారం ఉండేలా చర్యలు తీసుకోవాలి.

**నిబంధనలు పాటించాల్సిందే..**

**- రాము, జిల్లా విద్యాశాఖ అధికారి** ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అధిక ధరలకు పుస్తకాలు విక్రయిస్తే చర్యలు తప్పవు. విద్యార్థుల ప్రవేశాలు, ఫీజుల వసూళ్లు, రికార్డుల నిర్వహణ, విద్యార్థులకు వసతుల కల్పన తదితర విషయాల్లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు పాటించాలి.ద

## రాహుల్ గాంధీపై 'మిస్సింగ్' పోస్టర్లు...

ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తరచూ చేపడుతున్న విదేశీ పర్యటనలను లక్ష్యంగా చేసుకుని బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ మేరకు 'మిస్సింగ్ రాహుల్ (లాపతా రాహుల్)' పేరుతో సరికొత్త పోస్టర్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆయన పర్యటనల కోసం చేస్తున్న ఖర్చులపై ప్రశ్నలు సంధిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఈ క్యాంపెయిన్‌ను ఉద్ధృతం చేసింది. ఈ ప్రచారంలో భాగంగా పలు సినిమా పోస్టర్లను మార్ఫింగ్ చేస్తూ బీజేపీ నేతలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. "ఛడ్ దే ఇండియా", "రాహుల్ ఇన్ పారిస్", "పరదేశ్" వంటి పేర్లతో వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాను 'పర్యటనల నేత'గా మార్చాలని కొందరు బీజేపీ అధికార ప్రతినిధులు ఎద్దేవా చేశారు. ఢిల్లీ బీజేపీ యూనిట్ "స్వదేశ్ వర్సెస్ పరదేశ్" పేరుతో పోస్టర్ విడుదల చేయగా, గోవా బీజేపీ రాహుల్ గాంధీ థాయ్‌లాండ్‌లో విహారయాత్ర చేస్తున్నారా? అంటూ ప్రశ్నించింది.బీజేపీ నేతలు షెహజాద్ పూనావాలా, ఆర్పీ సింగ్ వంటి వారు రాహుల్ పర్యటనల ఖర్చు, పారదర్శకతపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు సుమారు 55 సార్లు విదేశీ పర్యటనలు చేశారని, వీటికి దాదాపు రూ.60 కోట్లకు పైగా ఖర్చయి ఉండవచ్చని వారు అంచనా వేశారు. ఆయన వెల్లడించిన ఆదాయానికి, ఈ పర్యటనల ఖర్చులకు ఏమాత్రం పొంతన లేదని, ఈ పర్యటనలకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు.అయితే, బీజేపీ చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ పార్టీ అంతే ధీటుగా తిప్పికొట్టింది. రాహుల్ గాంధీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడని, ప్రపంచవ్యాప్తంగా ఆయనకు ఆహ్వానాలు అందుతుంటాయని పేర్కొంది. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రేరేపిత ఆరోపణలని కొట్టిపారేసింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ ఈ విషయంపై స్పందిస్తూ, "రాహుల్ గాంధీ కేవలం మన దేశ నాయకుడే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది ఆయన్ను గొప్ప నాయకుడిగా భావిస్తారు. అందుకే వివిధ దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుంచి ఆయనకు నిరంతరం ఆహ్వానాలు వస్తుంటాయి" అని స్పష్టం చేశారు.

## డ్రగ్స్‌పై పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములే

డ్రగ్స్ బారిన పడకుండా యువత ఎల్లప్పుడూ వీటికి దూరంగా ఉండాలని సీఎం హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, అందుకోసం వారు స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం చట్టాలు, పోలీసుల చర్యల వల్లే కాకుండా.. ప్రజల్లో సరైన అవగాహన పెంచడం ద్వారానే మాదక ద్రవ్యాల నియంత్రణ పూర్తిగా సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అక్రమ డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లకుండా ఉండేందుకు.. వారిలో సానుకూల ఆలోచనలు, నైతిక విలువలను పెంపొందించడం ఎంతో ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల జరిగే నష్టాలపై నిరంతరం అప్రమత్తత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహమ్మారిని రూపుమాపడానికి అందరం కలిసికట్టుగా చేసే సమిష్టి పోరాటమే శాశ్వత పరిష్కారమని, డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి పౌరుడూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.ద

## ఆర్ఎస్ ప్రవీణ్ హత్యకు ప్రభుత్వం కుట్ర పన్నుతోంది

ప్రవీణ్ కుమార్‌కు ఉన్న భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే తగ్గించిందని ఆందోళన వ్యక్తం చేశారు.

"ఆయనకు భద్రతను పూర్తిగా తొలగించాలని లేదా కుదించాలని ఇంటెలిజెన్స్ ఏమైనా నివేదిక ఇచ్చిందా? ఒకవేళ ఇస్తే ఆ నివేదికను ప్రభుత్వం ఎందుకు దాస్తోంది? తక్షణమే పబ్లిక్ డొమైన్ లో పెట్టాలి" అని డిమాండ్ చేశారు. ప్రవీణ్ కుమార్‌కు ఏదైనా జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# సబ్ స్టేషన్ నిర్వహణకు కాంట్రాక్టర్కు అప్పగించవద్దు: పి సుదర్శన్ రెడ్డి

### యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్‌బి మహావీర సర్కిల్, స్టేషన్ రోడ్,

**మూన్ 26, వైయస్సార్ కడప జిల్లా.** ఎ పి ఎ స్ పి డి సి ఎల్ యాజమాన్యం 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్వహణ పనులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు లేదా ఏజెన్సీలకు అప్పగించేందుకు చేసిన ప్రయత్నాలపై యునైటెడ్ యూనియన్ కడప జిల్లా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విషయమై యూనియన్ ప్రతినిధులు ఈరోజు కడప నగరంలోని విద్యుత్ భవన్లో ఉన్న కడప ఆపరేషన్ సర్కిల్ ప్రాంతీయ పర్యవేక్షణ ఇంజనీర్ వారికి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఒప్పందాల ఉల్లంఘనలి: గతంలో కుదిరిన ఒప్పందల ప్రకారం 33/11 కె.వి సబ్స్టేషన్ మెయింటెనెన్స్ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించకూడదని యాజమాన్యం స్పష్టమైన నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఎ పి స్ పి డిసి ఎల్ చర్యలు ఈ పరస్పర ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘించడమే. జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు బి నాగమల్లయ్య శ్రీహరి మాట్లాడుతూ. 17-10-2025 నాటి మినిట్స్ అమలు చేయాలి. గత ఏడాది అక్టోబర్ 17 జరిగిన సమావేశం నీటిలు తీసుకున్న నిర్ణయాలు యాజమాన్యం వెంటనే అమలు చేయాలి అప్పట్లో ఒప్పుకున్న అంశాలను విరుద్ధంగా వ్యవహరించడం యూనియన్లతో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. యూనియన్ జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. కట్టపరమైన నిబంధనలు తిరస్కరణ.



ట్రైపాడ్ ఒప్పందం మరియు జీవో ఎంఏఎస్ నెంబర్ 35 ప్రకారం ఉద్యోగ సంఘాలతో కుదిరిన నిబంధనలను గౌరవించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉంది యూనియన్లతో సంప్రదించకుండా ఏ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం తగదు ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం. ప్రస్తుతం శాఖాపరమైన (ఓ & ఎం) సిబ్బంది సబ్ స్టేషన్ లో అత్యంత సమర్థవంతంగా నిధులు నిర్వహిస్తున్నారు విధి నిర్వహణలో ప్రమాదాల బారిన పడి శారీరిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు కూడా ఇక్కడే తగిన పనులు కల్పిస్తున్నారు. ఈ పనులను అవుట్సోర్సింగ్ చేయడం వల్ల వారి ప్రయోజనాలను తీవ్ర నష్టం జరుగుతుందని పరిశ్రమల్లో శాంతి భద్రతలు విద్యుత్ రంగంలో పారిశ్రామిక శాంతి, సౌహార్ద వాతావరణం కొనసాగాలంటే కుదిరిన ఒప్పందాల పవిత్రతను కాపాడాలి, తక్షణమే సబ్స్టేషన్లు ప్రవేశపెట్టిన ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సురేంద్రబాబు, నాయబ్ రసూల్, నాగ మల్లయ్య, నందీశ్వర్ రెడ్డి, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నార్రు

# అగ్నిగుండంలో దిగినటువంటి భక్తులు,గ్రామస్తులు





**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి** వైయస్సార్ కడప జిల్లా కాజీపేట మండలం పత్తూరు గ్రామంలో పీర్ల పండుగ జరుగుతున్న సంగతి తెలిసిందే, ఈరోజు ఉదయం 7 గంటల సమయంలో గ్రామం మొత్తం పిర్లు ఊరేగింపు, మరియు అగ్ని గుండం లో భక్తులు దిగడము తోటి భక్తులు వారి భక్తిని, నమ్మకాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో ఖాజీపేట మండలం లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ముజావర్లు కడియాల ఫయాజ్, షైక్ వలి సాహెబ్, మాబు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు, మొహరం పండగ అనేది మహమ్మద్ ప్రవక్త మనవళ్లు హసన్, హుస్సేన్ జ్ఞాపకర్తం జరుపుకోవడం జరుగుతుందని, మరియు హసన్ హుస్సేన్ ల యొక్క వీరోచిత పోరాటానికి గుర్తుగా వారిని స్మరించుకుంటూ, గుర్తు చేసుకుంటూ, హిందూ ముస్లిం సోదరులు కలిసి జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుందని, మరియు ఆనాడు కర్బలాలో జరిగినటువంటి మహాసంగ్రామాన్ని గుర్తు చేసుకుంటూ, కన్నీటితో వారి త్యాగాలను మరొక్కసారి ప్రజలకు వివరిస్తూ మహమ్మద్ ప్రవక్త చూపించినటువంటి దారిలో నడుస్తూ,భక్తి భావం ప్రదర్శించడము జరుగుతుంది అని తెలిపారు.

# మార్కెట్ యార్డు భూమి కేటాయింపు రద్దు చేయాలి..

### రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో "సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు" చైతన్య గేయం ఆవిష్కరణ.

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 26 ( నంది పత్రిక )** రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి రచించి, రూపొందించిన "సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు" సిద్ధాంతమా? లేక కేవలం నినాదమా? ప్రజలే నిర్ణయించాలి... సమాజమే ఆలోచించాలి... అనే సందేశాత్మక గేయాన్ని శుక్రవారం నంద్యాలలోని సమితి ప్రధాన కార్యాలయంలో అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతాంగ సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ పరిశోధన కోసం ఏర్పాటు చేసిన ప్రజాహిత సంస్థలను పరిరక్షించి మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతులకు నిల్వ, మార్కెటింగ్, బ్యాంకింగ్ తదితర సేవలను విస్తరించాల్సిన నూనెపల్లె మార్కెట్ యార్డులోని విలువైన భూమిని రాజకీయ అవసరాలకు కేటాయించడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, రాయలసీమ రైతాంగ అభివృద్ధికి కీలకమైన నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (=ూ=ూ)లో తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని కొనసాగించడం వల్ల వ్యవసాయ పరిశోధనలు, రైతులకు అందాల్సిన సేవలకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రజా సంస్థల భూములను ఇతర అవసరాలకు వినియోగించడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. "సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు" అనే సిద్ధాంతాన్ని విశ్వసిస్తున్నామని చెప్పే పాలకులు, ప్రజాహిత సంస్థల ఆస్తులను రాజకీయ అవసరాలకు వినియోగించడం నిజంగా సిద్ధాంతమా? లేక కేవలం నినాదమా? అనే ప్రశ్నను ఈ గేయం సమాజం ముందుంచుతోందన్నారు. ఈ ఉద్యమం ఏ ఒక్క రాజకీయ పార్టీకి వ్యతిరేకం కాదని, ప్రజా ఆస్తుల పరిరక్షణ, రైతాంగ సంక్షేమం, ప్రజా సంస్థల బలోపేతం కోసం జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమమని పేర్కొన్నారు. రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, అన్ని రాజకీయ పార్టీలు కలిసి ప్రజా ఆస్తులను కాపాడేందుకు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నూనెపల్లె మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన రెండు ఎకరాల భూమి కేటాయింపును ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, రైతాంగ ప్రయోజనాలను కాపాడాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే, నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థలం (=ూ=ూ)లో ఏర్పాటు చేసిన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రత్యామ్నాయ ప్రాంతానికి తరలించి, వ్యవసాయ పరిశోధన సంస్థను పూర్తిస్థాయిలో పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, ప్రముఖ న్యాయవాది శంకరయ్య, ఏపీ రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి రామచంద్రుడు, సహాయ కార్యదర్శి సురేష్, గాయకుడు నారాయణ గౌడ్, భాస్కర్ రెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# అమ్మవారి సేవలో పార్లమెంటు సమన్వయకర్త అధికారి కృష్ణ...



**మాధవరం1, పార్వతీపుర గ్రామం, వైయస్సార్ కడప జిల్లా.** కడప చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం మండలం మాధవరం 1 పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారిని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారికృష్ణ అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే అమ్మవారు 23వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా అమ్మవారి సేవలో పాల్గొంటా అని తెలిపారు శీతల గంగమ్మ అమ్మవారి ఆశీర్వాదం ప్రతి కుటుంబానికి కలిగి ఆరోగ్యవంతులుగా ఉండాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వానికి రెండేళ్ల పాలనపై అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని గుడ్డలు పోటు పార్టీ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అమ్మవారి ఆశీర్వాదంతో అన్ని స్థానాలు గెలుచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధం వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్, టిడిపి సీనియర్ నేత మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, జనసేన పార్టీ నేతలు పసుపులేటి గంగయ్య విజయ్, కొండయ్య , సోమేశ్ తదితరులు పాల్గొన్నారు

# సిఎం డిప్యూటీ సిఎంలకు ధన్యవాదములు

### స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పీట్ల మద్దిలేటీ.



**బేతంచెర్ల జూన్ 26( నందిపత్రిక ).** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం సీఎం నరచంద్రబాబు నాయుడుకు రాష్ట్రము లోని దివ్యాంగుల తరుపున ప్రత్యేక ధన్యవాదములును,బేతంచెర్ల స్ఫూర్తి దివ్యాంగుల స్వచంద సేవ సంస్థ అధ్యక్షులు పీట్ల మద్దిలేటి,కార్యదర్శి రాముడు తెలిపారు.ఈసందర్బంగా శుక్రవారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్రం ప్రభుత్వం మరియు రాష్ట్రకూటమి ప్రభుత్వం, దివ్యాంల అహర్నిశలు కష్టాన్ని చూసి వారి కోసం ప్రభుత్వము వారు భాధ్యతగా తీసుకొని,బుజాలమీద వేసుకొని దివ్యాంగుల కొరకు, కర్నూలులో కృత్రిమ అవయవాలు తయారీ కేంద్రం మంజూరు చేయించడం మంచి పరిణామం.దివ్యాంగులకు కృత్రిమ చేయి,వీల్ చైర్స్, వినికిడి పరికరాలు తయారు చేయుటకు మన ఉమ్మడి కర్నూలు జిల్లాకు కేంద్రంలో ఏర్పటుపై సిఎం.చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సిఎం. పవన్ కళ్యాణ్ ద్వారా వచ్చిందన్నారు. దీనివల్ల అనేక మంది దివ్యాంగులు ఉపాధి పరంగా గాని,మరియు వ్యాపారాలు చేసుకోవడానికి గాని, ఉద్యోగాలు చేసుకొనుటకు సులువుగాను,నడవటానికి మేముకూడా,సకాలంగులుకు దీటుగా సమానంగా ఉంటుందని చెప్పి ఆనంద వ్యక్తం చేస్తున్నామని అన్నారు.ఎపి.సీఎంకు,డిప్యూటీ సిఎంకు,మంత్రి నారా లోకేశ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేశారు.ఈకార్యక్రమంలో శకుంతల, సురేష్, శ్రీను,మారెప్ప, రామాంజనేయులు, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణ

**నంద్యాల ప్రతినిధి. జూన్ 26 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శుక్రవారం అన్నప్రసాద వితరణ చేసినట్లు లయన్ పెసల శ్రీకాంత్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సమన్వయకర్త తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా నంద్యాల ప్రభుత్వా సర్వజన ఆసుపత్రిలో వచ్చు పేషెంట్ల సహాయకులకు అన్న ప్రసాద వితరణ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు మరియు సాయంకాలం ఏడు గంటలకు చేస్తున్నట్లు తెలిపారు.సయ్యద్ అస్మతున్నీసా 5వ వర్ధంతి సందర్భంగా వీరి కుమారులు ఎస్ ఖలీల్ ,ఎస్ కమల్ భాష మరియు ఎస్ ఎం భాష(బాబీ) కుటుంబ సభ్యుల సహకారంతో సుమారు 200 మందికి అన్న ప్రసాద వితరణ నిర్వహించామన్నారు.నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దూరప్రాంతాల నుంచి వైద్యం కొరకు ఎంతోమంది వస్తుంటారని వారికి ప్రత్యనిత్యం అన్న ప్రసాదం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు.





# డ్రగ్స్ రహిత రాష్ట్రమే మన అందరి ఏకైక లక్ష్యం.

### నంద్యాలలో ఏపీ వీహెచ్‌ఏ, స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహారం.




**నంద్యాల జూన్ 26 నంది పత్రిక:** మాదక ద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టి, "డ్రగ్స్ రహిత రాష్ట్రం"గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే మనందరి ఏకైక లక్ష్యం కావాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు.
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని... ఏపీ వీహెచ్‌ఏ సహకారంతో స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలో భారీ జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.ఘనంగా ప్రారంభమైన ర్యాలీ మానవహారం. నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణం నుండి ఈ ర్యాలీ ప్రారంభమైంది. జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ర్యాలీ పొడవునా యువత, స్వచ్ఛంద సేవా నిర్వాహకులు మాదకద్రవ్యాల దుర్వినియోగానికి మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద భారీ మానవహారాన్ని ఏర్పాటు చేసి ప్రజల్లో, ముఖ్యంగా యువతలో చైతన్యాన్ని నింపారు.ఈ సందర్భంగా ఏపీ వీహెచ్‌ఏ జనరల్ సెక్రటరీ షేక్ ఇస్మాయిల్ మరియు స్టేట్ కోఆర్డినేటర్ మన్మోహన్ మాట్లాడుతూ... యువత తమ బంగారు భవిష్యత్తును మత్తు పదార్థాలకు బానిస చేసి పాడుచేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు దస్తగిరి మాట్లాడుతూ, సమాజంలో డ్రగ్స్ మహమ్మారిపై నిరంతరం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ వినూత్న అవగాహన కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్టార్ యూత్ అసోసియేషన్ ముఖ్య సిబ్బంది ఖాదర్ వలి, లక్ష్మి, జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వైద్య సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# వివాహ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నేతలు



**సిద్ధవటం, 26** నూతన దంపతులను టిడిపి నేతలు ముత్యాల తలంబ్రాలతో ఆశీర్వదించారు మండలంలోని భాకరాపేట గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో, నూతన దంపతులు, నాగరాజు నాయుడు, లోకేశ్వరి వివాహం సందర్భంగా మండల టిడిపి నేతలు ముత్యాల తలంబ్రాలతో ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త జీవితంలో అడుగుపెడుతున్న దంపతులకు అష్ట ఐశ్వర్యాలు కలిగి సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రులు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, నిత్య పూజ కోన చైర్మన్ రాజేంద్రప్రసాద్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, టిడిపి సీనియర్ నేత మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు టిడిపి యువనేత తుర్ర ప్రతాప్ నాయుడు, టిడిపి నేతలు మల్లు విజయభాస్కర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పిచ్చి రెడ్డి పాల్గొన్నారు



## సీఏ ఉత్తీర్ణుడైన తాళ్లూరి శ్యామ్‌కు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అభినందనలు



**వెలుగోడు, జూన్ 26 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణానికి చెందిన మీ సేవా నిర్వాహకుడు తాళ్లూరి నాగరాజు కుమారుడు తాళ్లూరి శ్యామ్ చార్టర్డ్ అకౌంటెన్సీ (సీఏ) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా గురువారం వేల్పనూరులో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శ్యామ్‌ను అభినందిస్తూ, సీఏ వంటి ప్రతిష్ఠాత్మక కోర్సులో విజయం సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యాలతో మరింత ముందుకు సాగి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బలుసా రాము, సంజీవరాయ,ప్రసాద్ పాల్గొని శ్యామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


## ఘనంగా డివి కృష్ణ నాలుగో వర్ధంతి




**కర్నూలు ప్రతినిధి. జూన్ 26 . (నంది పత్రిక ):** డి వి కృష్ణ నాలుగో వర్ధంతిని కర్నూల్ నగరంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఏ అరులప్ప బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డివి కృష్ణ ఆదర్శ కమ్యూనిస్టు విప్లవోద్యమ నాయకుడు దళితపేటలో అంబేద్కర్ సంఘాలు బట్టి రెండు గ్లాసుల పద్ధతిని వ్యతిరేకంగా పోరాటం చేశాడు బీడీ కార్మికులను కూలీలను సమ్మె కట్టి కూలి రేట్లు పెంచుకొని ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశాడు ఈ విధంగా నిజాం సుగర్సు రైతాంగ సమస్యల పైన పోరాటం చేసి వారి హక్కుల కోసం పోరాటం చేశారు భూ పోరాటాలు కూలీ పోరాటాలు నిర్మించి గ్రామీణ ప్రాంతాలలో రైతు కూలీ సంఘాలు నిర్మించి హక్కులను సాధించారు నేడు దేశంలో ప్రపంచంలో తీవ్రమైన ఆర్థిక సంక్షేమం తలెత్తుతున్నది. సామ్రాజ్యవాదులు యుద్ధాలను మన నెత్తి మీద రుద్ది బారాలను విధ్వంసాలను మిగులుస్తున్నారు బడా కార్పొరే కంపెనీలకు లాభం చేకూరుస్తున్నారు. మరోవైపు దేశంలో మోడీ 12 ఏళ్ల పాలనలో రాజ్యాంగ మౌలిక వ్యవస్థలన్నీ లోబర్చుకొని మత ప్రతిపాదికన ప్యాసిజానికి రోడ్డు నిర్మించి ముస్లింలని ఇతర మతాలని కాదు విప్లవ కారులను కమ్యూనిస్టులను చివరకు ప్రతిపక్షాలను కూడా ఈ దేశంలో నిర్మూలించే వైఖరి చేపట్టారు. ఒకవైపు దేశంలో ప్రజల హక్కులు అరిస్తున్నాయి. దేశంలో కార్మిక కార్మికులు రైతాంగము నిరుద్యోగులు యువజనులు రైతులు వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి ఎదురవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి టి తిరుపాలు టి యు సి ఐ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ సురేష రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

### ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :** జిల్లాలో జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కు సంబంధించిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని జూన్ 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 28 వ తేదీన బూత్ స్థాయి లో పోలియో చుక్కలను వేస్తారని, ఆ రోజు మిస్ అయిన పిల్లలకు 29, 30 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 3,52,164 మంది ఉన్నారని, వీరందరికీ పోలియో చుక్కలు వేయించాలని అధికారులను ఆదేశించారు.. ఇందుకోసం 1630 పోలియో బూత్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రులందరూ తమ ఐదేళ్లలోపు పిల్లలకు జూన్ 28న సమీప పోలియో బూత్‌లో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు అయ్యేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణాల్లో కార్యక్రమం గురించి తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. ఆడియో వీడియోలను పట్టణాలు, కర్నూలు నగరంలో ప్రదర్శించాలని ట్రాఫిక్ సిగ్నల్ ల వద్ద అనౌన్స్మెంట్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీల ద్వారా టామ్ టామ్ ద్వారా తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపివో ను ఆదేశించారు..విద్యార్థులు,ఎన్జీవోలు, మహిళా సంఘాలు తదితరులతో ర్యాలీలు నిర్వహించాలని కలెక్టర్ డీఈవో, మున్సిపల్ కమిషనర్లు, డి ఆర్ డి ఏ, మెప్మా పీడీలను ఆదేశించారు. .. అంగన్వాడీ టీచర్లు, ఆశా, ఏఎన్ఎం ల ద్వారా వినియోగించుకొని పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. మిస్ అయిన పిల్లలకు మరుసటి రోజు ఇంటింటికీ వెళ్ళి పోలియో చుక్కలు వేయించాలన్నారు. సిడిపిఓ లు, సూపర్వైజర్లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పీడీని ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లలో ప్రజలకు తెలిసే విధంగా బస్సులకు స్టిక్కర్లను అతికించడం, ఆడియో, వీడియో ల ప్రదర్శన చేయాలన్నారు. 27వ తేదీన విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని, ప్రేయర్ లో పల్స్ పోలియో తేదీల గురించి పిల్లలకు చెప్పాలని, బ్లాక్ బోర్డ్ మీద తేదీలను రాయించి, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు. మహిళా సంఘాలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, వారి పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడి, మెప్మా పీడీని ఆదేశించారు. పోలియో వ్యాక్సిన్ నిల్వ ఉంచిన గవర్నమెంట్ హాస్పిటల్స్, పిహెచ్సిలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. కార్మికులు, వలస వచ్చిన వారి పిల్లలకు పోలియో చుక్కలు వేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సమాచారశాఖ డిడి ని ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ప్రదీప్ కుమార్, ఐసిడిఎస్ పిడి విజయ, డి ఆర్ డి ఏ పి డి రమణారెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు, డిఇఓ సుధాకర్, ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# 30న విజయవాడ లో జరిగే ధర్నా ను జయప్రదం చేయండి





### ఎం వి సుబ్బారెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

**బద్వేల్ జూన్ 26నంది పత్రిక :** రాష్ట్రంలో రైతులు కౌలు రైతులు ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులతో జేవి భవన్ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బద్వేల్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పివి రమణ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఎం వి సుబ్బారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ గారు సిపిఐ ఏరియా కార్యదర్శి పి మస్తాన్ ఏరియా సహాయ కార్యదర్శి ఎన్ ఇమ్మానియేలు జిల్లా సమితి సభ్యులు పొంగూరు నాగరాజు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా అధ్యక్షులు ఎం.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ...రైతాంగం తీవ్ర సంక్షోభం లో ఉందని పంటలు పండగ పంటలు అమ్ముకోలేక ఆర్థికంగా చితికిపోయి అనేకమంది రైతులు అప్పుల ఊబి లో కూ రుకుపోయారని అప్పులు కట్టలేక అనేక మంది రైతులు ఆత్మహత్య కూడా చేసుకుంటున్నారని తక్షణమే రెండు లక్షల వరకు రైతు రుణాలను మాఫీ చేసి రైతన్న ఆదుకోవాలని అలాగే ప్రకృతి వైపరీత్యాలు వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి ఉచిత పంటల బీమా పథకాన్ని కొనసాగించి రైతులు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు తక్షణమే 10 లక్షల నష్టపరిహారం అందించి వారి ని ఆదుకోవాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తర్వాత గత రెండు సంవత్సరాలుగా రైతాంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందన్నారు ఎన్నికల ముందు రైతులకు అనేక అహమీలు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు కాకుండా అట కె క్కాయని విమర్శించారు. వ్యవసాయ రంగం వరస నష్టాల పెరిగిన, సాగు ఖర్చులు గిట్టుబాటు ధరలు లేకపోవడం ప్రకృతి వైపరీత్యాల అప్పుల భారం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎరువులు విత్తనాలు పురుగుల మందు డీజిల్ ధరలను నియంత్రించి సాగు ఖర్చులు తగ్గించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర హామీ చట్టం తీసుకురావాలని అన్నదాత సుఖీభవ నిధులను ఎకరాకు పదివేలకు పెంచాలని 50 సంవత్సరాలు దాటిన రైతుకు 15 వేలురూపాయలు పెన్షన్ ఇవ్వాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి అన్ని విధాల సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేయాలని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు తగినంత నీరు అందించాలని, వ్యవసాయ యంత్రాలు విత్తనాలు ఎరువులపై అధిక సబ్సిడీలు కల్పించాలని అంతేకాకుండా ఈ డిమాండ్ల సాధన కోసం జూన్ 30వ తారీఖున విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి ధర్నాను రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏరియా నాయకులు ఏ శేషారెడ్డి కే ఓబుళపతి కే సుబ్బారెడ్డి రమణారెడ్డి విష్ణు శ్రీనివాసులు శివ ప్రసాదు వెంకటరమణ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలి





### ప్రతి ఇంటికి వెళ్లి 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలి

### ఈ ప్రక్రియ మొత్తం బిఎల్ఏ లను పిలిపించి వారి సమక్షంలో జరిగేటట్లు చూడాలి

### జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి: బ్యూరో చీఫ్ జూన్ 26, నంది పత్రిక** ఎస్ ఐ ఆర్ లో భాగంగా ఓటర్ల నమోదు, ధృవీకరణ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ .వెంకటేశ్వర్ తెలిపారు శుక్రవారం ఉదయం తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు శంకర్ నాయుడు కాలనీ ముత్యాలమ్మ గుడి వీధి లో , వసుంధర నగర్ లో విస్తృతంగా పర్యటించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి జిల్లాలో నమోదు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించడంతో పాటు ఎన్రోల్మెంట్ ఫారాలను తప్పనిసరిగా అందజేసి వాళ్లకు అర్థమయ్యేలా వివరించి పారాలను పూరించడంలో సహకరించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సర్ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బీఎల్వోలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని సర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్లకు స్వయంగా ఎన్రోల్మెంట్ ఫారాలను అందజేశారు. ఇంటింటి సర్వే సందర్భంగా 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుతం ఆ గృహాల్లో నివసిస్తున్న ఓటర్ల వివరాలను సరిపోల్చాలని కలెక్టర్ సూచించారు. జాబితాలో ఉన్న వ్యక్తులు ఆ ఇంటిలో లేకపోతే వారు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారో గుర్తించి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ప్రత్యేక కార్యాచరణతో పనులను వేగవంతం చేసి శాతాన్ని గణనీయంగా పెంచాలని అధికారులకు సూచించారు. బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. బీఎల్వోలు ప్రతి గృహాన్ని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలని, ఎవరూ మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్ల నమోదు, ధృవీకరణ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి రూరల్ తహసిల్దార్ జనార్దన్ రాజు, బి ఎల్ ఏ లు బి ఎల్ వోలు పాల్గొన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ తిరుపతి అర్బన్ మండలం ఆటోనగర్లో పర్యటించి అక్కడ జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి , సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇదిలా ఉండగా పట్టణ పరిధిలో సర్ ప్రక్రియ పరిశీలన సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో సరఫరా అవుతున్న త్రాగునీరు సక్రమంగా వస్తుందా, పింఛను ఒకటో తేదీ అందుతుందా అని ఆరా తీశారు, డ్రైనేజీ నీ పరిశీలించి సక్రమంగా క్లీన్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పట్టణ ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ ఉప కమిషనర్ అమరయ్య, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఎలక్షన్ డి టి సుధాకర్ నాయక్ రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

### ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ షాహాబుద్దీన్

**ఆత్మకూరు జూన్ 26 (నందిపత్రిక):** విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించి, తమ ప్రతిభను చాటడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ షాహాబుద్దీన్ పిలుపునిచ్చారు. ఆత్మకూరు ఎన్టీఆర్ కెవికె స్టేడియంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన "ఉచిత 100 రోజుల షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా శిక్షణ శిబిరాన్ని" ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.

**క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు!** ఈ సందర్భంగా షాహాబుద్దీన్ మాట్లాడుతూ.. ఆత్మకూరు కెవికె స్టేడియంలో ప్రతి క్రీడకు కావాల్సిన ఆవశ్యకమైన వసతులు, మంచి సహకారం అందుబాటులో ఉన్నాయని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడా కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాలలో 3 శాతం రిజర్వేషన్ ఉంటుందని, దీని ద్వారా చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని ఆయన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ మాట్లాడుతూ.. ఈ ఉచిత శిక్షణ శిబిరం వంద రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో (పాఠశాలలు, కళాశాలలు ముగిసిన తర్వాత). ఆత్మకూరు పట్టణ మరియు పరిసర ప్రాంతాలలోని 8 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల లోపు బాలబాలికలు ఈ శిక్షణకు అర్హులు. ఈ క్యాంపునకు షటిల్ శిక్షకుడిగా ఆత్మకూరు పట్టణానికి చెందిన జాతీయ షటిల్ క్రీడాకారుడు ఖాజా హుస్సేన్‌ను నియమించినట్లు వెల్లడించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కల్పిస్తున్న ఈ అద్భుతమైన సువర్ణావకాశాన్ని స్థానిక విద్యార్థులు,

యువత తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్, ఉపాధ్యక్షులు మోమిన్ యూసఫ్, జబ్బార్, ఖలీల్, హాజీ, తైక్వాండో కోచ్ ఖాజా హుస్సేన్ మరియు స్థానిక క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లాలో ద్వితీయ స్థానం లో నిలిచిన రుద్రవరం ఆదర్శ పాఠశాల

### కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారానికి ఎంపిక





**రుద్రవరం ప్రతినిధి జూన్ 26 (నంది పత్రిక):** నంద్యాల జిల్లాలోని మొత్తం 20 ఆదర్శ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మూడు పాఠశాలల్లో ఒకటిగా నిలుస్తూ, 99.89 శాతం ఉత్తీర్ణతతో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న రుద్రవరం ఆదర్శ పాఠశాల అరుదైన ఘనతను సాధించింది. ఈ అద్భుత విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, గ్రామ పెద్దలు, అధికారుల ప్రోత్సాహం మరియు జాయింట్ డైరెక్టర్ తాహెరా సుల్తానా సమర్థవంతమైన నాయకత్వమే ఈ విజయానికి కారణమని కొనియాడారు. ఈ ఘనత పట్ల యావత్ పాఠశాల కుటుంబం ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్న ప్రిన్సిపాల్, ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని రేపు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనీయా చేతుల మీదుగా అందుకోనున్నట్లు తెలిపారు.

## ఈర్నపాడులో ఎస్ ఐ ఆర్ ను చేపట్టిన వైయస్సార్ పార్టీ



**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 26 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో శుక్రవారం వైఎస్ఆర్ పార్టీకి చెందిన నాయకులు ఎస్ ఐ ఆర్ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. వైయస్సార్ పార్టీ రైతు విభాగం కార్యదర్శి సిద్ధం మౌలాలి రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఎర్రం గోపాల్ రెడ్డి, గ్రామంలోని 176, 177, 178 బూతులలో పర్యటించారు. ప్రజలందరూ జాగ్రత్తగా తమ ఓటును నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటు హక్కు కు అర్హత కలిగిన వారందరూ కూడా తమ ఓటును నమోదు చేయించుకోవడంలో జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఈ విషయంలో జాగ్రత్త వహిస్తే రాబోవు ఎన్నికల్లో ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు.

## రెవెన్యూ అధికారుల మాయాజాలం.

### పోరంబోకు భూమిని ఓ వ్యక్తికి అప్పగింత. రూ 10 లక్షలకు విక్రయం.

**రుద్రవరం ప్రతినిధి జూన్ 26 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలోని కోటకొండ రెవెన్యూ కే.కొత్తూరు గ్రామంలో సర్వే నంబర్ 571/1ఏ లో ఉన్న 1.30 ఎకరాల పోరంబోకు భూమిలో, 10 సెంట్ల స్థలాన్ని రెవెన్యూ అధికారులు ఒక వ్యక్తికి కేటాయించగా, సదరు వ్యక్తి సెంట్ రూ.లక్ష చొప్పున మొత్తం రూ.10 లక్షలకు విక్రయించాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పదుల ఏళ్లుగా తాము ఆ భూమిని వాడుకుంటున్నామని చెబుతున్న గ్రామస్థులు, తమకు తెలియకుండానే రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి భూమిని కేటాయించడంపై గురువారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను నిలదీశారు. ఈ విషయంపై స్పందించిన తహసీల్దార్ నాగవీణ, దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## జూన్ 30న విజయవాడలో రైతు సంఘం మహాధర్నా

### రైతులు కదలిరావాలని పిలుపు



**రుద్రవరం ప్రతినిధి జూన్ 26 (నంది పత్రిక):** రైతులు మరియు కౌలు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం ఈనెల 30న విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు, ఇందులో భాగంగానే శుక్రవారం రుద్రవరం ఎంపీడీవో కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. నంద్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. భాస్కర్, మండల కార్యదర్శి బాల నరసింహుడు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి, రైతుల పట్ల ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వ తీరును ఎండగట్టారు. పంటలకు కనీస మద్దతు ధర కల్పించకపోవడం, అప్పుల ఊబిలో కూరుకుపోయి అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకోవడం వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. తక్షణమే రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని, సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు మంజూరు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని, పంటల బీమాను పునరుద్ధరించాలని మరియు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ. 7 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పంటల కొనుగోలులో జరుగుతున్న సిండికేట్ మాయాజాలాన్ని అరికట్టి, ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలని కోరుతూ, రైతుల హక్కుల సాధన కోసం జూన్ 30న చలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతు సంఘం నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## వెలుగోడులో ఉచిత గణన ఫారాల పూరింపు కార్యక్రమం పై విశేష స్పందన.



**వెలుగోడు, జూన్ 26 (నంది పత్రిక):** ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అబిజా సూద్ యూత్ సభ్యులు సూచించారు. శుక్రవారం వెలుగోడులో ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ గణన ఫారాల ఉచిత పూరింపు కార్యక్రమం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వద్ద నిర్వహించడం జరిగింది. గణన ఫారాలు నింపుకునేందుకు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకుండా, ప్రజలకు అందుబాటులో ఉండేలా స్వచ్ఛందంగా ఈ సేవలను అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా నిర్వహించిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని తెలియజేసారు. సుమారు వెయ్యి మంది తమ గణన ఫారాలను ఈ శిబిరంలో ఉచితంగా పూరించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అర్హులైన ఓటర్లు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని యూత్ సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో చాంద్ బాషా, నాగస్వామి, అంకన్న, పుల్లం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్లపోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రగ్స్ పై అవగాహణ సదస్సు.




**బేతంచెర్ల జూన్ 26 ( నంది పత్రిక ).** ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, బేతంచెర్ల పోలీసు స్టేషన్ ఆవరణలో సిఐ. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో, భారీ ఎత్తున ప్రజలను సమీకరించి, డ్రగ్స్ పై అవగాహణ సదస్సు కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో సిఐ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలలో యువత డ్రగ్స్ మాయలో చిక్కు కొందన్నారు. క్షనిక ఆనందం కోసం మొదలైన ఈ డ్రగ్స్ వ్యసనం ప్రారంభమై, చివరకు జీవితాన్ని నాశనం చేస్తుంది. కుటుంబం కూడా దెబ్బ తింటుంది. సమాజానికే ముప్పు వాటిల్లు తుంది. అందుకే మత్తు రహిత సమాజం కొరకు కుటుంబ సభ్యులు, స్వచ్చంద సంస్థలు, ప్రతి పౌరుడు భాద్యతగా కృషి చేయాలన్నారు. అంతే గాకుండా పాఠశాలలు, విద్యాసంస్థలు, సామాజిక సంస్థల భాగ స్వామ్యంతో, ఈ డ్రగ్స్ మహమ్మారిని అరికట్టి, మన భారత దేశాన్ని, డ్రగ్స్ రహిత దేశంగా మార్చు కొనుటకు, ప్రతి భారత పౌరుడు కృషి చేయాల్సిన అవసరము ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ. రమేష్ బాబు, పోలీసు సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## బండి ఆత్మకూరు మండలంలో కన్నుల పండగలా మొహరం వేడుకలు





**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 26:** బండి ఆత్మకూరు మండలంలో వేడుకలు శుక్రవారం కన్నుల పండగలా జరిగాయి. గత మూడు రోజుల నుండి ఆయా గ్రామాలలో కొలువై ఉన్న పీర్లకు ప్రజలు కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం నుండి గ్రామాలలో పీ ర్లను ఊరేగించారు. మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు, ఏ కోడూరు కడమల కాలువ, పార్నపల్లి, గ్రామాలలో పీర్ల ఊరేగింపు కార్యక్రమం జరిగింది. డీజేల హోర్లు, డప్పులు, తప్పెట్ల సందళ్లతో ఊరేగింపు కార్యక్రమం జరిగింది. బండి ఆత్మకూరులో ఇమాం ఖాసిం, హుస్సేన్ ఆలం, చందమామ పేర్లు కలిగిన 15 పీర్లను ఊరేగించారు. అంతకుముందు నిప్పుల గుండం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం గ్రామంలో ఊరేగింపు సాగింది. కడమల కాల్వ గ్రామంలో పోలీసు పహార మధ్య ఊరేగింపు జరిగింది. గ్రామంలో గత సంవత్సరం పీర్ల పండుగ సందర్భంగా జరిగిన చిన్నపాటి ఘర్షణను దృష్టిలో ఉంచుకొని ఎస్సై జగన్మోహన్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అంతకు ముందు రోజు రాత్రి ప్రజలందరిని సమైక్యపరిచి గ్రామంలో పీర్ల పండగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అందరికీ సూచించారు. ఎలాంటి ఘర్షణలు లేకుండా గ్రామంలో మొహరం వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. కర్బలా యుద్ధంలో ఇమామ్ హుస్సేన్ ఆయన అనుచరులు సత్యం కోసం ప్రాణాలు అర్పించారు. వారి బలిదానాన్ని ఆశయాలను స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో పీర్లను ఊరేగించడం ఆనవాయితీగా జరుగుతూ ఉంది.



## భక్తిశ్రద్ధలతో ముగిసిన మొహర్రం షహదత్ వేడుకలు

### శోకగీతాలు అలపిస్తూ రక్తం చిందించిన షియా ముస్లింలు మాతం ఊరేగింపులోపెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు



**బనగానపల్లె, జూన్ 26 నందిపత్రిక** కర్బలలో జరిగిన యుద్ధంలో వీరమరణం చెంది అసువులుబాసిన మహమ్మద్ ప్రవక్త మనుమలైన హసన్, హుస్సేన్ ల మృతికి సంతాప సూచకంగా బనగానపల్లె పట్టణంలో ఈ నెల 17న ప్రారంభమైన మొహర్రం వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసాయి. మధ్యాహ్నం ఒకటిన్నరకు దొరకొటలో మల్లిస్ ప్రార్థనల అనంతరం దొర కోటనుంచి ప్రారంభమైన ఆలంల (పీర్ల) ఊరేగింపు పోస్టాఫీసు, ఆస్థానం, పోలీస్ సర్కిల్ కార్యాలయం, పాతబస్టాండ్ మీదుగా బయలుదేరి జుర్రేగట్టున పీర్లదట్టీలపై నీళ్లు చల్లి దట్టీలను ఒక ప్రత్యేక పేటికలో ఉంచటంతో ముగిసింది. స్థానిక నవాబు కోటనుంచి ప్రారంభమైన ఈ ఊరేగింపులో షియా తెగకు చెందిన ముస్లింలు ఆలంల ఊరేగింపులో శోకగీతాలు అలపిస్తూ, ఎదపై చురకత్తులతో రక్తం చిందేలా కొట్టుకుంటూ మాతం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో నవాబు వంశీకులు నవాబ్ మీర్ ఫజల్ ఆలీఖాన్ ఆయన కుమారుడు మీర్ గులాం అలీఖాన్ వారి కుటుంబీకులు మాతం చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొన్నారు. సాయంత్రం మొహారం వేడుకల్లో కొండపేట పెద్ద పీర్ల చావిడిలో 10 రోజులుగా పూజలందుకున్న హసన్, హుస్సేన్ పిర్లను, బీబీ ఫాతిమా పిర్లను జుర్రేరు గట్టున నిమజ్జనం చేసి దట్టీలపై నీళ్లు చల్లి ఒక పేటికలో భద్రపరచటంతో ఆఖరి ఘట్టమైన షహదత్ వేడుకలు ముగిసాయి. మొహర్రం సంతాప సూచకంగా పట్టణంలో సినిమా హాళ్ళు బంద్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ తర్వాత అంతే ఘనంగా మాతం జరుపుకుంటు జరిగే ఈ వేడుకల్ని చూసేందుకు పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. సాయంత్రం మొహారం వేడుకల్లో కొండపేట పెద్ద పీర్ల చావిడిలో 10 రోజులుగా పూజలందుకున్న హసన్, హుస్సేన్ పిర్లను, బీబీ ఫాతిమా పిర్లను జుర్రేరు గట్టున నిమజ్జనం చేసి దట్టీలపై నీళ్లు చల్లి ఒక పేటికలో భద్రపరచటంతో ఆఖరి ఘట్టమైన షహదత్ వేడుకలు ముగిసాయి.

**భారీ పోలీస్ బందోబస్తు** : మొహారం షహదత్ ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా డోన్ డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బనగానపల్లె అర్బన్, రూరల్ సిఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథరెడ్డిల పర్యవేక్షణలో బనగానపల్లె, అవుకు, నందివర్గం ఎస్సైలు దుగ్గిరెడ్డి, కల్పన, భూపాలుడు పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



## రేపు మార్కాపురం జిల్లాకు సీఎం చంద్రబాబు..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం (జూన్ 2) మార్కాపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కీలకమైన వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించడంతో పాటు, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సీఎం పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. వివరాల్లోకి వెళితే, శనివారం ఉదయం 9:55 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరనున్న సీఎం చంద్రబాబు, 10:45 గంటలకు మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల మండలం గంటవానిపల్లె గ్రామానికి చేరుకుంటారు. అక్కడ అధికారులు, ప్రజాప్రతినిధులతో కొద్దిసేపు సమావేశమైన అనంతరం, ఉదయం 11 గంటలకు వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. పనుల పురోగతి, నాణ్యతపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

# సర్ ప్రక్రియపై వైసీపీ నాయకులు, బీఎల్‌ఏలతో సమావేశం.





## నిర్వహించిన ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి

**బేతంచెర్ల జూన్ 26 (నంది పత్రిక )** బేతంచెర్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పట్టణము నందు కొనసాగుతున్న సర్ (స్పెషల్ సమ్మరీ రివిజన్) ప్రక్రియపై వైసిపి నాయకులు, బీఎల్‌ఏలతో శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) తమ పరిధిలో పర్యటించే టప్పుడు, బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండి ప్రక్రియను జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో నమోదు కావడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని తెలిపారు. సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబురెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్. లక్ష్మి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ,మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,గొర్మానుకొండ గ్రామ మాజీ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు,వార్డు కౌన్సిలర్లు,టౌన్ బిఎల్ఎలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపతిరావుపేటలో దళితుల స్మశాన వాటికకు నూతన బ్రిడ్జి ఏర్పాటుకు రైతుల సహాయం.



**నంది పత్రిక ఆత్మకూరు..** ఈరోజు శ్రీపతిరావు పేట గ్రామం నందు మాజీ సర్పంచ్ గారైనటువంటి పొందుగల వాణి రెడ్డి ఆదేశాలతో పుల్లారెడ్డి తన యొక్క సొంత డబ్బులతో రెండు లక్షల రూపాయలతో దళిత కాలనీ నందు దళితుల యొక్క స్మశాన వాటికకు గత 100 సంవత్సరాల నుంచి ఎటువంటి నిర్మాణం లేదు కానీ పొందుగల పుల్లారెడ్డి ఈ యొక్క సమస్యను చూసి చెల్లించారు చనిపోయినటువంటి వారిని పూడ్చిపెట్టడానికి వాగునుదాటుకుని వెళ్లడానికి వీలు లేక ఎక్కడపడితే అక్కడ పూడ్చిపెట్టేవారు ఈ యొక్క సమస్యను తెలుసుకున్నటువంటి పుల్లారెడ్డి వెంటనే ఈ యొక్క సమస్యను పరిష్కరించారు అలాగే మాజీ మండల అధ్యక్షులు కీర్తిశేషులు డాక్టర్. ఎం మహేశ్వరయ్య వారి కుమారుడు మరియు కుమార్తె వారి తండ్రి యొక్క జ్ఞాపకార్థంగా 50000 వేల రూపాయలను విరాళంగా ఇచ్చారు గ్రామంలోని దళితులందరూ కలిసి ఒక లక్ష రూపాయలు పోగు చేసుకుని ఈ యొక్క బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశార బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయడానికి సహకరించినటువంటి దాతలు శ్రీ పుల్లారెడ్డి మరియు డాక్టర్ ఎం మహేశ్వరాయ కుటుంబ సభ్యులను దళితులంతా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు దళిత వాడలా శ్రేయసుకు పాటుపడుతున్నటువంటి పుల్లారెడ్డి మరియు మహేశ్వరయ్య కుటుంబాలకు దళితులంతా రుణపడి వీరి యొక్క అడుగుజాడల్లో నడుస్తారని గ్రామస్తులు తెలియజేశార ఈ కార్యక్రమంలో పొందుగల గోపాల్ రెడ్డి చిట్యాల పుల్లారెడ్డి సోంపల్లి ధనంజయుడు మరియు గ్రామ ప్రజలు దళితులు పాల్గొన్నారు



# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు..
# గురు మోహన్ వ్యాఖ్యలను ఖండించిన శీలంశెట్టి లక్ష్మయ్య

**పోరుమామిళ్ల జూన్ 26: (నంది పత్రిక )**బద్వేల్‌కు చెందిన వైసీపీ నాయకుడు గురు మోహన్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను పోరుమామిళ్ల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఎప్పుడూ కులాలు, మతాల మధ్య విభేదాలు రెచ్చగొట్టే రాజకీయాలు చేయలేదని స్పష్టం చేశారు. తాను పుట్టిన కులాన్ని గౌరవిస్తూనే ఇతర కులాలను కూడా గౌరవించాలని, అలాగే తన మతాన్ని గౌవిస్తూ ఇతర మతాల పట్ల కూడా సమాన గౌరవం కలిగి ఉండాలని చెప్పే గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని అన్నారు.ప్రస్తుతం రాజకీయ మనుగడ కోసం వైసీపీకి చెందిన



కొందరు నాయకులు పవన్ కళ్యాణ్‌పై అనవసర విమర్శలు చేస్తున్నారని జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య విమర్శించారు. కులం పేరుతో చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న వైసీపీ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం, కులం పేరుతో విమర్శలు గుప్పించడం సరైన రాజకీయ సంస్కృతి కాదని శీలంశెట్టి లక్ష్మయ్య అన్నారు. ఇదే విధంగా కొనసాగితే ప్రజలు తగిన సమయంలో సరైన తీర్పు ఇస్తారని, వైసీపీ రాజకీయంగా మరింత బలహీనపడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. చివరగా, ప్రజల కోసం నిజాయితీగా పని చేసే నాయకుడు పవన్ కళ్యాణ్ అని,

ఆయనపై ఇలాంటి విమర్శలు చేయడం తగదని పోరుమామిళ్ల జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య స్పష్టం చేశారు.

# సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



**మహానంది జూన్ 26 (నంది పత్రిక):-** సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం అని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త బెల్లం శ్రీనివాసులు ఇటీవల కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాణంలో మరణించారు. సీఎం సహాయ నిధి తరపున అతని కుటుంబానికి ఆసరాగా రూ.2,50,000 అతని తల్లిదండ్రులు బెల్లం వెంకటరమణ,లక్ష్మీదేవి లకు మహానందిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని,టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు శ్యామల జనార్ధన్ రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ కంచర్ల శివశంకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వం కోల్పోయి రాష్ట్ర ప్రజలకు వెలుగులు నింపిన త్యాగధనుల పట్ల నిర్లక్ష్యం ఎందుకు..?! గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు.

## 93వ రోజుకు చేరుకున్న శ్రీశైలం నీటి ముంపు బాధితుల రిలే నిరాహార దీక్షలు.

**నందికొట్కూరు జూన్ 26(నంది పత్రిక )** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా నిర్వాసితులై, జీవో నెం.98 ప్రకారం ఉద్యోగ నియామకాల కోసం దీక్షలు చేపడుతున్న శ్రీశైలం నీటి ముంపు బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సర్వం కోల్పోయి రాష్ట్ర ప్రజలకు వెలుగులు నింపి త్యాగాలు చేసిన ముంపు బాధితుల పట్ల ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని వాల్మీకి బోయ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు , సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు.శ్రీశైలం నీటిముంపు బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 93వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర నాయుడు, సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు బాధితులకు తన సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజా మద్దతు సంతకాల సేకరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ, దశాబ్దాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్న నీటిముంపు బాధితుల సమస్యను ప్రభుత్వం అత్యంత మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. జీవో నెం.98 ప్రకారం అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఉద్యోగాలు కల్పించి, వారి కుటుంబాలకు శాశ్వత భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గత 93 రోజులుగా ఎండనక, వాననక నిరంతర దీక్షలు కొనసాగిస్తున్న బాధితుల ఆవేదన, ఆక్రోశం, బాధలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు గుర్తించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు . బాధితుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారి దీక్షలను విరమింపజేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు .అదేవిదంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్, విద్యా, ఐటీ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే స్పందించాలన్నారు . అనంతరం నీటిముంపు బాధితుల సంఘం నాయకులు జయన్న మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముంపు బాధితులు బి నాగేంద్ర,సీ.పీ.ఐ ఎం.(యం.ఎల్.) లిబరేషన్ పార్టీ నందికొట్కూరు పట్టణ కార్యదర్శి కాటేపోగు సామన్న, జూపాడుబంగ్లా కార్యదర్శి శ్రీరాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.



# సర్ ప్రక్రియపై వైసీపీ నాయకులు, బీఎల్‌ఏలతో సమావేశం.

## నిర్వహించిన ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి



**బేతంచెర్ల జూన్ 26 (నంది పత్రిక )** బేతంచెర్ల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పట్టణము నందు కొనసాగుతున్న సర్ (స్పెషల్ సమ్మరీ రివిజన్) ప్రక్రియపై వైసిపి నాయకులు, బీఎల్‌ఏలతో శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) తమ పరిధిలో పర్యటించే టప్పుడు, బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండి ప్రక్రియను జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో నమోదు కావడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని తెలిపారు. సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబురెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్. లక్ష్మి రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ,మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,గొర్మానుకొండ గ్రామ మాజీ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు,వార్డు కౌన్సిలర్లు,టౌన్ బిఎల్ఎలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్లలో కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ ముగింపు వేడుక.

## 3 రోజులు పూజలు అందుకొని ఏటికి వెళ్లిన పీర్లు.

బేతంచెర్ల పట్టణంలోనూ, మండలంలోని వివిధ గ్రామాలకో మొహరం పండుగ ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో నిర్వాహకుల ఆధ్వర్యంలో, మొహరాం ముగింపు వేడుకలు నిర్వహించడంజరిగింది మొహరం ఉత్సవాల్లో భాగంగా ముస్లిం సోదరులుఅత్యంత సుందరంగా అలంకరించిన పంజాలు,తాజియాలతో శుక్రవారం ప్రజల మధ్యన భారీ ఊరేగింపు నిర్వహించారు.పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన పీర్ల ఊరేగింపులో, వందలాది మంది భక్తులు, చిన్నారులు,పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పంజాలకు అగరు ధూపాలు వేస్తూ,యా హుస్సేన్ నినాదాలతో వీధులు మార్మోగాయి.

మత సామరస్యానికి ప్రతీకగా మొహరం వేడుకల్లో హిందూ,ముస్లిం సోదరులు కలిసి పాల్గొనడం విశేషంగా నిలిచింది. పలువురు హిందూ సోదరులు పంజాలకు మొక్కులు చెల్లించుకుని తమభక్తిని చాటుకున్నారు. వేడుకల సందర్భంగా



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, బేతంచెర్ల సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎస్ఐ,రమేష్ బాబు,పోలీస్ సిబ్బంది ఊరేగింపు కార్యక్రమం వెంట ఉండి భద్రతా చర్యలు చేపట్టారు.

సాయంత్రం పట్టణ శివారులోని గుండం వద్ద తాజియాల(పీర్లు) నిమజ్జనంతో మొహరం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

# ఘనంగా మొహరం వేడుకలు

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని దుద్యాల గ్రామంలో శుక్రవారం ఘనంగా వేడుకలు ముగిశాయి. గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి పీర్ల చావిడిలో కొలువైన పీర్లు శుక్రవారం సాయంత్రం సమయంలో వందలాదిమంది ప్రజల మధ్యన ఏటికి వెళ్లాయి. మాసూం వలి స్వామి పీరు, పెద్ద పీరు, ఊసే నాలం పీరు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి మొహరం వేడుకలు ఘనంగా ముగిశాయి. పీర్ల చావిడిలో కొలువుదీరిన పీర్లు గ్రామస్తులంతా కలిసి భక్తి శ్రద్ధలతో పూజలు కాయ కర్పూరాలు సమర్పించారు. ఈ వేడుకలు రబ్బానీ, ముర్తుజావలి, శివ, మక్బూల్, వలి, అలీ, మాబు, ఇబ్రహీం గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.



## డివైడింగ్,సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**నందికొట్కూరు జూన్ 26(నంది పత్రిక )** పట్టణంలో ఆర్టిసి బస్టాండ్ నుంచి శ్లోక స్కూల్ వరకు, 3 కోట్ల రూపాయలతో జరుగుతున్న రోడ్డు డివైడింగ్, సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ మరియు రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్వయంగా సందర్శించి తనిఖీ చేసి పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిదంగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.డివైడింగ్, సెంట్రల్ లైటింగ్ రహదారులతో పట్టణం మరింత అభివృద్ధికి నోచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, పగిడ్యాల మండల కన్వీనర్ పల్చని మహేష్ శ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి.కాంట్రాక్టర్, పాల్గొన్నారు.

## ఈగల్ సెల్, డ్రగ్స్ కు వ్యతిరేకంగా మోటార్ సైకిల్ ర్యాలీ..



**క్రైమ్, నంది ప్రతినిధి, వైయస్సార్ కడప జిల్లా, జూన్ 26.** ఈగల్ ఐజిపి శ్రీకే రామకృష్ణ ఐపీఎస్, శ్రీ మహేశ్వర రాజు ఐపీఎస్, ఎస్పీ ఈగల్ ఆపరేషన్ మరియు శ్రీ నగేష్ బాబు ఎస్పీ ఈగల్ అడ్మిన్ వారి సూచనలు మేరకు, నిషాముక్త భారత్ అభియాన్ (న్ ఎంబీఏ) లో భాగంగా శుక్రవారం కడప నగరం లో ఏడి డిజేబిలిటీ & వెల్ఫేర్ మరియు కడప జిల్లా ఈగల్ సెల్ వారి ఆధ్వర్యంలో కడప నగరంలోని మహావీర్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కడప వన్ టౌన్ సిఐ శ్రీ చిన్న పెద్దయ్య, ట్రాఫిక్ సిఐ శ్రీ తులసి రామ్, మరియు ఎక్సైజ్ శ్రీ కృష్ణ కుమార్, మోడల్ ఆఫీసర్ శ్రీకృష్ణ కుమార్ ఏడి, ఈగల్ టీం సభ్యులు అయూబ్ ఖాన్ & గురు శేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని మత్తు పదార్థాలు నివారణ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ర్యాలీకి హాజరైన అధికారులు మరియు యువత అందరూ కూడా డ్రగ్స్ నిర్మూలనలో తమ వంతు పాత్రను నిర్వహిస్తామని సంతకాలు కూడా చేయడం జరిగింది.




## మొహరం సందర్భంగా భక్తులకు అన్నదానం..

**నంది ప్రతినిధి, జూన్ 26, వైఎస్ఆర్ కడప జిల్లా.** మొహరం సందర్భంగా భక్తులకు అన్నదానం. ముస్లిం సోదరులకు నూతన సంవత్సరం మొహరం పండుగ సందర్భంగా కడప నగర అల్లూరి సీతారామరాజు నగర్ నందు పీర్ల మఖాన్ వద్ద మహబూబ్ బాషా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మైనార్టీ నేత అమీర్ బాబు పాల్గొన్నారు. గత 15 సంవత్సరం నుండి మొహరం పండుగ సందర్భంగా భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ సేవలు అందించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మొహరం నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మైనార్టీ నేత అమీర్ బాబు మాట్లాడుతూ. ప్రజలందరూ చక్కగా ఐకమత్యంతో ఉండి హిందూ మరియు ముస్లిం సోదరులకు చాంద్ బాషా, మైనార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అలా నామస్మరణ చేస్తూ. అందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# 'ఎస్ఐఆర్' వేగవంతానికి ప్రత్యేక చర్యలు

### శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపెయిన్

### కర్నూల్ వీఆర్వో కమిషనర్ చల్లా ఓబులేష్



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బుధవారపేట 122, 123, 124, ఖల్లా 192, 193 పోలింగ్ కేంద్రాల పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ప్రజలకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పించి, 2002 ఓటరు జాబితాను 2026 జాబితాతో సరిపోల్చి, స్వయంగా ఎన్యూమరేషన్ ఫారాలు పూరించారు. రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సహకారం తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నప్పుడు వారికి ముందస్తు సమాచారం ఇవ్వాలని ఈఆర్వో, బిఎల్వోలకు సూచించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఎస్ఐఆర్‌లో ఎన్యూమరేషన్ ఫారాల అందజేత, డిజిటలైజేషన్ ప్రక్రియకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. విద్యావంతులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల ఉద్యోగులు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యం కావొచ్చని, తమ వీధిలో ఉన్న ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పూరింపులో సహకారం అందించాలని కోరారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లకు ఇరుగుపొరుగున ఉన్న వారు సమాచారం అందించాలని, అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామి కావాలని సూచించారు. అదేవిధంగా ఈ శని, ఆదివారాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీఎల్‌వోలు, సూపర్వైజర్లు, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేయడం, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలను చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఈఆర్వో ధనుంజయ, సూపర్వైజర్లు వేణుప్రియ, రసూల్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదం వల్ల నష్టపోయిన పసుపు రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

**కర్నూలు సిటీ నందిపత్రిక** దుగ్గిరాల శుభం పసుపు కోల్డ్ స్టోరేజీలో అగ్ని ప్రమాదం వల్ల నష్టపోయిన బాధిత పసుపు రైతులతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం క్వింటాకు రూ.7వేల చొప్పున నష్ట పరిహారం తక్షణమే చెల్లించాలని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి తరపున మీ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.2024 జనవరి 19న దుగ్గిరాల్లోగల శుభం కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల ఒక లక్ష 4వేల (బస్తా ఒకటి 75 కిలోలు) బస్తాల పసుపు దగ్ధమైంది. 296 మంది రైతులకు చెందిన( 404 బాండ్లు) పసుపు కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాదం వలన బాపట్ల, గుంటూరు, పల్నాడు, కడప, ఎన్టీఆర్ తదితర జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ఆ రోజు నాటికి క్వింటా పసుపు రూ.13,400 విలువ ఉంది. నూతనంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం క్వింటాకు రూ.7వేల చొప్పున పరిహారం ఇప్పిస్తామని రైతులతో ఒప్పందం చేసుకుంది. రెండేళ్లు



పూర్తవుతున్నప్పటికీ ఇంతవరకు సింగిల్ పైసా సైతం నష్టపోయిన బాధిత రైతులకు చెల్లించలేదు. రేపూ, మాపూ అంటూ వాయిదాలు వేస్తున్నారు. పైగా కుంటి సాకులు చూపించి రైతులను మధ్య విభేదాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతులతో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించి క్వింటాకు రూ.5వేలు మాత్రమే ఇస్తామని కూటమి నేతలు చెప్పటం చాలా దారుణం. ఇప్పటికే రెండేళ్లు పూర్తవుతున్నా రైతులకు నష్టపరిహారం అందక పోవటంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అనేక రూపాలలో రైతాంగం ఆందోళన చేసినప్పటికీ ఫలితం రాకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులు పండించిన పసుపు తాలూకా పెట్టుబడులన్నీ వడ్డీకి తీసుకువచ్చినవే. ఒకవైపు వడ్డీల మీద వడ్డీలు పెరుగుతూ అసలు వడ్డీలు కలిపితే తడిచి మోపుడవుతున్నది. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగాను, రాష్ట్ర ప్రభుత్వం జాప్యం వల్ల రైతులను కోలుకోలేని స్థితిలోకి నెట్టవేశారు. రైతులు నష్టపోవడానికి కారణమైన శుభం మహశ్వరి కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం మళ్లీ పసుపు యార్డులోకి ప్రవేశించి వ్యాపారం చేస్తూ లాభాలు గడుస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికైనా మీ కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత పసుపు రైతులకు ఒప్పందం చేసుకున్న మేరకు క్వింటాకు రూ.7వేల చొప్పున తక్షణమే చెల్లించాలని, రైతులను మోసగించి నష్టపరిచిన శుభం మహశ్వరి కోల్డ్ స్టోరేజీ యాజమాన్యానికి పసుపు మార్కెట్లో ఉన్న లైసెన్స్ రద్దు చేయాలని, దాంతో పాటు రాష్ట్రంలోఎక్కడా వ్యాపారం చేయకుండా శుభం మహశ్వరి కోల్డ్ స్టోరేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## ప్రజా ప్రయోజనాల కోసం ఏకమైన ముగ్గురు ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాష్ట్రం మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ధరూర్ జేమ్స్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** గత 70 సంవత్సరాలుగా కొనసాగుతున్న తుంగభద్ర నదీజలాల వివాదాన్ని పరిష్కరించటంకోసం,కర్ణాటక ,తెలంగాణా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల ప్రజలయొక్క నీటి కష్టాలను తొలగించటం కోసం ఏకాభిప్రాయంతో ఒక్కతాటిపైకి వచ్చిన మూడు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు కి,కర్ణాటక ముఖ్యమంత్రి డీకే .శివకుమార్ కి మరియు తెలంగాణా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి మూడు రాష్ట్రాల ప్రజానీకం తరపున మనసారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.అదేవిదంగా తుంగభద్ర నదీ జలాల పరిష్కారం కోసం మూడు రాష్ట్రాలకు చెందిన సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం తెలిపిన కేంద్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు సి ఆర్ .పాటిల్ కి మూడురాష్ట్ర ప్రజానీకం తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.105 ఎవీజ ల నీటినిల్వ సామర్థ్యం కలిగిన తుంగభద్ర జలాశయం కర్ణాటక , తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలప్రజలకు సాగునీరు,తాగునీరు అందిస్తున్న అత్యంత కీలకమైనజలాశయం. అదేవిధంగా 215 ఎవీజ నీటి నిల్వ సామర్థ్యం కలిగివుంటూ ఇటు రాయసీమ , అటు కృష్ణా డెల్టా కు సాగు తాగు నీరు అందించే అత్యంత కీలకమైన శ్రీశైలం జలాశయం మనుగడలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుంది తుంగభద్ర జలాశయం .ఇంతటి కీలకమైన తుంగభద్ర జలాశయం గేటు కొట్టుకుపోయి జీవకోటికి ప్రాణాధారమైన నీరు దిగువప్రాంతానీ తరలిపోతూ మూడు రాష్ట్రాల ప్రజల భవిషత్తును ప్రశ్నార్థకంగా మారుతున్న అయోమయ సమయంలో నేను ఉన్నాను అంటూ ముందుకొచ్చిన నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ కి చెందిన విశ్రాంత ఇంజనీరింగ్ నిపుణుడు కన్నమ్మనాయుడు ద్వారా తుంగభద్ర జలాశయం నుండి దిగువకు నీటిప్రవాహం జరుగుతుండగానే గేటును అమర్చి నీరు వృథాకాకుండా తుంగభద్ర జలాశయం నీటిపైన ఆధారపడిన మూడురాష్ట్రాల ప్రజలకు అండగానికించిన గొప్పనాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆధునిక జలాశయాలను కాపాడుకోవలసిన గురుతర బాధ్యతను మరచిపోయిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు 5 సంవత్సరాల తనపాలనలో జలాశయాల నిర్వహణను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించటం వలన 2020 లో కడపజిల్లా లో సంభవించిన వరదల కారణంగాంగా అన్నమయ్య జలాశయం గేటు కొట్టుకు పోయింది విచారకరం ఏమిటంటే జగన్ మోహన్ రెడ్డి నిర్లక్ష్యం, అలసత్వం , అనుభవ రాహిత్యం వలన అన్నమయ్య జలాశయం పూర్తిగా కొట్టుకుపోయి 38 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం కాకుండా వందల సంక్యలో పశువులు ప్రాణాలు కోల్పోవడం,ప్రజలు వారి ఆస్తులను కోల్పోవటం జరిగింది అనే వాస్తవాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించవలసిందిగా సవినయంగా కోరుతున్నాను. 5 సంవత్సరాలపాటు తన అధికారాన్ని అక్రమాస్తులను కాపాడుకోవటం కోసం,సిబిఐ అక్రమాస్తుల కేసులలో బెయిల్ రద్దైపోయి తిరిగి జైలుకు వెళ్లకుండా ఉండటం కోసం జగన్ మోహన్ రెడ్డి ఉపయోగించుకున్నారేకానీ రాష్ట్ర అభివృద్ధికోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఏనాడు జగన్ మోహన్ రెడ్డి ఆలోచించలేదు అనే నిజాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించవలసిందిగా చేతులుజోడించి నమస్కరిస్తూ తెలియజేస్తున్నాను.5 సంవత్సరాల తనపాలనలో రాష్ట్రంలోని ఏఒక్క పెండింగ్ ప్రాజెక్టును పూర్తిచేయలేకపోయారు అదేసమయంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి ఐన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారు జగన్ మోహన్ రెడ్డి భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా గోదావరి నదులను అనుసంధానం చేసి కృష్ణా డెల్టా రైతులకు అండగానిలిచీన భవిషత్తు దార్శనికుడు ,అబివృద్ధి ప్రదాత ప్రియతనేత నారా చంద్రబాబు నాయుడు అనే విషయాన్ని రాష్ట్ర ప్రజానీకం గ్రహించవలసిందిగా సవినయంగా తెలియజేస్తూ 70 సంవత్సరాల జలవివాద పరిష్కారం కోసం, మూడు రాష్ట్రాల ప్రజల భవిషత్తు కోసం ఏకాభిప్రాయంతో ఒక్కతాటిపైకి వచ్చిన మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు మనసారా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.



## రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 26 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాళ్ల మండలం కాళ్లకూరు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న రీ-సర్వే పనులు, భూ హద్దుల నిర్ధారణ, రికార్డుల నమోదు, ప్రజలకు అందిస్తున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ-సర్వే రికార్డులను తనిఖీ చేసి, గ్రామ మ్యాప్‌ను పరిశీలిస్తూ సర్వే పురోగతి, భూ వివరాల నమోదుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు, పోరంబోకు భూముల వివరాలు, వాటి రక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారుల నుంచి సమగ్ర సమాచారం సేకరించారు. గ్రామంలో ప్రతి భూ యజమానికి సంబంధించిన హద్దులు ఖచ్చితంగా నిర్ధారించేలా సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని, ప్రజలకు పారదర్శక సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రీ-సర్వే ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, రికార్డుల నమోదు ప్రక్రియను కూడా వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా, భూ రికార్డులు మరింత ఖచ్చితత్వంతో రూపొందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ సేవలపై కూడా జాయింట్ కలెక్టర్ ఆరా తీసి, సేవల అందజేతలో జాప్యం లేకుండా, ప్రజలకు సత్వర సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసీల్దార్ సుందర్ సింగ్, వీఆర్వో సీతారాము, సర్వేయర్ వంశీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనే ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియ లక్ష్యం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**తాడేపల్లిగూడెం బ్యూరో చీఫ్ జూన్ 26, నంది పత్రిక** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే లక్ష్యమని, ఈ ప్రక్రియపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) చేపడుతున్న సర్వేను పరిశీలించడంతో పాటు, ఓటర్లతో నేరుగా మాట్లాడి ఎన్రోల్మెంట్ ఫారాలు అందాయా లేదా, 2002 నాటి ఓటర్ల జాబితాలో వారి పేర్లు ఉన్నాయా అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ప్రస్తుతం ఉన్న ఓటర్ల వివరాలను 2002 నాటి ఓటర్ల జాబితాతో సరిపోల్చి మ్యాపింగ్ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు 70 శాతం మ్యాపింగ్ పూర్తయిందని, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్రోల్మెంట్ ఫారాల పంపిణీ కూడా దాదాపు 90 శాతం పూర్తయిందన్నారు. చనిపోయిన వారి పేర్లు, ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో నమోదైన ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగిస్తూ, అర్హులైన ప్రతి 18 సంవత్సరాలు నిండిన పౌరుడిని ఓటర్ల జాబితాలో చేర్చేందుకు ఈ ప్రక్రియ దోహదపడుతుందని వివరించారు. ఎవరూ తమ ఓటు తొలగిపోతుందేమోనని భయపడాల్సిన అవసరం లేదని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి మాత్రమే తుది నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. బీఎల్వోలు ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి ఎన్రోల్మెంట్ ఫారాలను అందజేయాలని ఆదేశించారు. ప్రజలు పూర్తి చేసిన ఫారాలను బీఎల్వోలు లేదా బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) ద్వారా సమర్పించవచ్చని చెప్పారు. అయితే బీఎల్ఏల పాత్ర గృహాలను గుర్తించడం, వ్యక్తులను గుర్తించడంలో సహకరించడం వరకే పరిమితమని స్పష్టం చేశారు. బిఎల్ఎలు ఒక పోలీస్ స్టేషన్ పరిధిలో రోజుకు గరిష్ఠంగా 50 ఎన్రోల్మెంట్ ఫారాలకే స్వీకరణ చేపట్టాలని తెలిపారు. జూన్ 15న ప్రారంభమైన ఇంటింటి సర్వే జూలై 14తో ముగియనున్నందున, ఆలోపు సర్వే, డేటా సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2004 సంవత్సరం తర్వాత జన్మించిన వారు తొలిసారిగా ఓటర్ల జాబితాలో నమోదు చేసుకునే సందర్భంలో వారి తల్లిదండ్రుల వివరాలను కూడా సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీఓ సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, డీఎస్పీ ధర్మారపు విశ్వనాథ్, తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, బూత్ లెవల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ పత్రాలు అందజేయాలి

### జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 26 నంది పత్రిక** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో బూత్ లెవల్ అధికారుల (బీఎల్వోలు) పాత్ర అత్యంత కీలకమని, ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి ఎన్యుమరేషన్ పత్రాలను స్వయంగా అందజేసి, అర్హులైన ప్రతి ఓటరును ఓటర్ల జాబితాలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీరవాసరం మండలం నందమూరు గరువు176 పోలింగ్ బూత్ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు నివాస గృహాలను సందర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి ఓటరు నమోదు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బీఎల్వోలు అందజేసిన ఎన్యుమరేషన్ పత్రాలను పూర్తిగా నింపి, నిర్ణీత గడువులోగా తిరిగి బీఎల్వోలకు అందజేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటర్ల జాబితాలో నమోదు కావడం అత్యంత ముఖ్యమన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛంగా, ఖచ్చితంగా ఉండేలా అధికారులు పూర్తి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ పత్రాలను పంపిణీ చేయడంతో పాటు, ప్రజలకు అవసరమైన వివరాలను స్పష్టంగా తెలియజేసి, పత్రాల నింపడంలో అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. అందిన ఎన్యుమరేషన్ ఫారాలను ఆలస్యం చేయకుండా వెంటనే డిజిటలైజేషన్ చేసి, సమాచారాన్ని ఎన్నికల వ్యవస్థలో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం గురించి ప్రతి పౌరుడికి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలు, వార్డుల్లో మైకింగ్, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సహకారంతో ప్రజలకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎలాంటి సందేహాలు, అపోహలకు లోనుకాకుండా ఎన్నికల అధికారులతో సహకరించి, తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.వి.రామాంజనేయులు, ఎంపీడీవో వైభవతి, బూత్ లెవల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భీమవరం29 30 31 స్వర్ణ వార్డుల పరిధిలో జరుగుతున్న పక్రియపై ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం బ్యూరో చీఫ్ 26 జూన్, నంది పత్రిక** .సర్ ప్రక్రియలో భాగంగా ఎన్రోల్మెంట్ ఫారాల డిజిటలైజేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. భీమవరం పట్టణంలోని 29, 30, 31 స్వర్ణ వార్డుల పరిధిలో జరుగుచున్న సర్ ప్రక్రియపై శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మ్యాపింగ్ ప్రక్రియ, డిజిటలైజేషన్ ఎంత శాతం పూర్తి చేశారు, తదితర వివరాలను బి ఎల్ వో లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2002 ఓటర్ల జాబితాతో సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రతి గృహాన్ని సందర్శించి ఎన్రోల్మెంట్ ఫారాలు అందజేయాలని, పాత ఓటర్ల జాబితా ప్రకారం సంబంధిత ఓటరు అడ్రస్ లో లేకపోతే వారి వివరాలను తెలుసుకొని కొత్త అడ్రస్సు నమోదు చేయాలని అన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నూరు శాతం పూర్తి చేసేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధతో నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అర్హత కలిగిన ఏఒక్క ఓటరు నమోదు కాకుండా ఉండకూడదని అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ పూర్తి పారదర్శకత, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మొహరం పండుగ వేడుకలు..

**చాగలమర్రి జూన్ 26 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలో చిన్నమకాణం లో వెలసిన లాల్ స్వామి మొహరం పండుగ వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. గ్రామ చావిడి నుండి లాల్ స్వామి పీర్ లు హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. లాల్ స్వామి చిన్నమ కానం గ్రామచావిడి నుండి గాంధీ సెంటర్ మీదుగా పెద్ద మకనం వరకు ఊరేగింపుగా వెళ్లడం జరిగింది. స్వామివారికి గంధం సమర్పించి పూలు నగదు కానుకలను సమర్పించుకున్నారు. గురువారం రాత్రి భక్తులకు లాల్ స్వామి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తజన సందోహంతో కిక్కిరిసిన వీధులలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు రూరల్ సీఐ బివి రమణ చాగలమర్రి ఎస్సై రాజారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఎరువుల పంపిణీలో పారదర్శకతే లక్ష్యం...

# దుష్ప్రచారాలను నమ్మొద్దు

**- ఏపీ ఏఐఎంఎస్ 2.0తో అక్రమ మళ్లింపులకు పూర్తిగా చెక్**

**- అక్రమాల దారులు మూసుకుపోవడంతోనే అసత్య ప్రచారం, పారదర్శక వ్యవస్థను చూసి కొందరిలో అసహనం**

**- నిజమైన రైతులకు మాత్రమే సబ్సిడీ ఎరువులు**

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి, బ్యూరో చీఫ్ జూన్ 26 నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పారదర్శకంగా, సకాలంలో సబ్సిడీ ఎరువులు అందించేందుకు ప్రవేశపెట్టిన ఏ పీ ఏ ఐ ఎం ఎస్ 2.0 వ్యవస్థ విజయవంతంగా అమలవుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ ఏడాది జూన్ 8వ తేదీ నుంచి కృష్ణా, కాకినాడ జిల్లాలను మినహాయించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0 ద్వారా యూరియా, డీఏపీ పంపిణీ చేపట్టామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 2,97,733 మంది రైతులకు 48,588 మెట్రిక్ టన్నుల యూరియా, 12,874 మెట్రిక్ టన్నుల డీఏపీ విజయవంతంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వ్యవస్థను అమలు చేస్తోందన్నారు. దీనివల్ల అర్హులైన నిజమైన రైతులకు మాత్రమే సబ్సిడీ ఎరువులు అందేలా పూర్తి భరోసా కల్పించామని మంత్రి పేర్కొన్నారు.రైతు సాగు చేస్తున్న పంట, సాగు విస్తీర్ణం, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (సూచీ+శాఖ) శాస్త్రీయ సిఫార్సుల ఆధారంగా అవసరమైన పరిమాణంలోనే ఎరువులు అందజేస్తున్నామని తెలిపారు. దీంతో సమతుల్య ఎరువుల వినియోగం పెరిగి, రైతులకు దిగుబడులు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ సబ్సిడీ కూడా సక్రమంగా వినియోగమవుతుందని చెప్పారు. ఏఐఎంఎస్ 2.0 ద్వారా ఎరువుల దుర్వినియోగం, అక్రమ నిల్వలు, మళ్లింపులు, రైతులు కాని వ్యక్తులకు విక్రయాలు పూర్తిగా అరికట్టే అవకాశం లభించిందన్నారు. ఎరువుల నిల్వలు, సరఫరా, పంపిణీపై రాష్ట్రవ్యాప్తంగా రియల్‌టైమ్ పర్యవేక్షణ సాధ్యమవుతోందని, ఐ ఎఫ్ ఎం ఎస్ ఏ పి ఏ ఐ ఎం ఎస్ భౌతిక నిల్వల సమన్వయంతో ఖచ్చితమైన నిల్వల నిర్వహణ జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత తలెత్తకుండా, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా పంపిణీ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. కౌలు రైతులతో సహా అర్హులైన ప్రతి రైతుకు సమాన అవకాశాలు కల్పించేలా ఈ వ్యవస్థ రూపొందించబడిందని చెప్పారు. ఎరువుల కొరత, నాణ్యత, అధిక ధరలు లేదా పంపిణీలో ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 155251 కు కాల్ చేయవచ్చని మంత్రి తెలిపారు.రైతులు తమ ఎరువుల కొనుగోలు చరిత్ర, అర్హత వివరాలను కూడా సులభంగా తెలుసుకునే అవకాశం కల్పించామని, రైతు-కేంద్రీకృత, పారదర్శక, సాంకేతికత ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థగా ఏపీ ఏఐఎంఎస్ 2.0 వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఏ నిజమైన రైతుకూ ఎరువు నిరాకరించబడకూడదు... ఏ అనధికార వ్యక్తి లేదా రైతు కాని వ్యక్తికి సబ్సిడీ ఎరువు అందకూడదు అన్నదే ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0 మార్గదర్శక సూత్రమని మంత్రి స్పష్టం చేశారు. వ్యవస్థ ప్రారంభ దశలో కొద్దిపాటి సాంకేతిక సమస్యలు ఎదురైనప్పటికీ వాటిలో అధిక భాగం ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అప్పుడప్పుడు ఓటిపి లేదా సర్వర్‌కు సంబంధించిన తాత్కాలిక సమస్యలు ఎదురవుతున్నా, ప్రత్యేక సాంకేతిక బృందాలు 24ఐ7 పర్యవేక్షణ చేస్తూ వాటిని వెంటనే పరిష్కరిస్తున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0 పూర్తిస్థాయిలో సజావుగా పనిచేస్తూ రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఎరువుల పంపిణీ కొనసాగుతోందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో సబ్సిడీ ఎరువుల పంపిణీలో చోటుచేసుకున్న అక్రమాలు, మళ్లింపులు, నిల్వలు, రైతులు కాని వ్యక్తులకు విక్రయాల వంటి అవకతవకలకు పూర్తిగా అడ్డుకట్ట వేయడానికే ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0 వ్యవస్థను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఈ పారదర్శక విధానం అమలులోకి రావడంతో అక్రమాలకు అవకాశం లేకుండా పోయిందని, దీంతో కొందరి స్వార్థ ప్రయోజనాలకు గండిపడిందని పేర్కొన్నారు. అందుకే మాజీ ముఖ్యమంత్రి జగన్ తనకు అనుకూలంగా ఉన్న పత్రిక ద్వారా రైతులను మభ్యపెట్టేలా నిరాధార కథనాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తనకు అనుకూలమైన కొందరు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ల ద్వారా యూరియా, డీఏపీ వంటి సబ్సిడీ ఎరువులను అక్రమంగా మళ్లించే అవకాశం ఉండేదని, ఇప్పుడు ఏ పి ఏ ఐఎంఎస్ 2.0 వల్ల అలాంటి అక్రమాలకు పూర్తిగా చెక్ పడిందన్నారు. సాక్షి పత్రిక వాస్తవాలను పూర్తిగా విస్మరించి నిరాధార కథనాలను ప్రచురించడం బాధ్యతాయుత జర్నలిజానికి విరుద్ధం. క్షేత్రస్థాయి వాస్తవాలు, అధికారిక గణాంకాలు, సంబంధిత వివరాలను ధృవీకరించిన తర్వాతే వార్తలు ప్రచురించాలి. పత్రిక యజమాని జగన్ రెడ్డి చెప్పగానే అసత్య కథనాలతో రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలు ప్రజలను తప్పుదోవ పట్టించడమే తప్ప ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడవు. నిజాలను తెలుసుకుని, వాస్తవాలను ప్రతిబింబించేలా బాధ్యతతో వ్యవహరించాలని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. వాస్తవాలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చేసే ప్రయత్నాలను రైతులు విశ్వసించరని, పారదర్శక పాలనతో నిజమైన రైతుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు


రాష్ట్రంలో టమాటా ధరలు పూర్తిగా పతనమయ్యాయంటూ, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారంటూ జరుగుతున్న ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో నమోదవుతున్న అధికారిక ధరలను పరిశీలిస్తే టమాటా ధరలు స్థిరంగానే ఉన్నాయని తెలుస్తోందన్నారు. ములకలచెరువు వ్యవసాయ మార్కెట్ కమిటీలో జూన్ 25న 10 కిలోల టమాటా కనిష్ఠ ధర రూ.100, గరిష్ఠ ధర రూ.210, మోడల్ ధర రూ.180 నమోదైందన్నారు. అలాగే గుర్రంకొండ సబ్ మార్కెట్ యార్డులో 10 కిలోల టమాటా కనిష్ఠ ధర రూ.112, గరిష్ఠ ధర రూ.192, మోడల్ ధర రూ.152 నమోదైందని తెలిపారు. ఈ అధికారిక గణాంకాలే మార్కెట్‌లోని వాస్తవ పరిస్థితిని తెలియజేస్తున్నాయన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారం చేయడం వల్ల రైతుల్లో అనవసర ఆందోళన నెలకొనడమే కాకుండా మార్కెట్‌పై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరులో ఉన్న జైన్ మ్యాంగో పల్ప్ యూనిట్‌కు సంబంధించి వస్తున్న ప్రచారంపై కూడా మంత్రి స్పందించారు. రెండు యూనిట్లలో ఒకటి నిరంతరంగా పనిచేస్తుండగా, మరో యూనిట్‌లో బాయిలింగ్ విభాగంలో ఏర్పడిన సాంకేతిక సమస్యను రెండు రోజుల వ్యవధిలోనే పరిష్కరించి తిరిగి కార్యకలాపాలు ప్రారంభించినట్లు అధికారుల నివేదికలో స్పష్టమైందన్నారు. యూనిట్ అనేక రోజులుగా నిలిచిపోయిందన్న ప్రచారం నిజం కాదని, ప్రస్తుతం మామిడి పండ్ల అన్‌లోడింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని, నిరాధార ప్రచారాలను పట్టించుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి:

### జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి



**ఆకివీడు బ్యూరో చీఫ్ జూన్ 26 నంది పత్రిక** జిల్లాలో భూముల రీ-సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆకివీడు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జాయింట్ కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో ఇప్పటివరకు సుమారు 60 శాతం రీ-సర్వే పూర్తయిందని జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన ఆయన మిగిలిన 40 శాతం పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి భూయజమానికి సంబంధించిన భూముల హద్దులు ఖచ్చితంగా నిర్ధారించేలా అత్యంత జాగ్రత్తతో సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు, వివాదాలకు అవకాశం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని, ప్రతి దశలో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. భూయజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియలో ప్రతి రైతు నుంచి ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సర్వే అనంతరం రికార్డుల నమోదు ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేసి రైతులకు త్వరితగతిన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహసీల్దార్ వంశి, మండల సర్వేయర్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డిఎస్పీ చొరవతో ప్రశాంతంగా గంగమ్మ గ్రామోత్సవం.



**వెలుగోడు, జూన్ 26 (నంది పత్రిక):** వెలుగోడు మండలంలోని గుంతకందాల గ్రామంలో గంగమ్మ గ్రామోత్సవం, బొల్లెద్దుల ఆవు ఊరేగింపు ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ చొరవతో శుక్రవారం అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో, వైభవంగా జరిగింది. గ్రామంలో సాంప్రదాయబద్ధంగా జరిగే బొల్లెద్దు ఆవు ఊరేగింపును తమ వీధుల్లో తిప్పకూడదని ఒక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో గ్రామంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న వెలుగోడు ఎస్.ఐ సురేష్ తక్షణమే స్పందించి ఇరు వర్గాల ప్రతినిధులను పిలిపించారు. ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో ఇరు వర్గాలకు నచ్చజెప్పి, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఊరేగింపు నిర్వహించుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. పోలీసుల సమయస్ఫూర్తితో వివాదం సుఖాంతమై, ఊరేగింపునకు అనుమతి లభించింది. డిఎస్పీ, ఎస్.ఐల సముచిత నిర్ణయంతో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గంగమ్మ గ్రామోత్సవం, బొల్లెద్దుల ఆవు ఊరేగింపు కనులపండువగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. సకాలంలో స్పందించి వివాదాన్ని పరిష్కరించి, ఉత్సవం ప్రశాంతంగా జరిగేలా సహకరించిన ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్, వెలుగోడు పోలీసు సిబ్బందికి గుంతకందాల గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి





**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 26 నంది పత్రిక** ఆళ్ళగడ్డ మండలం, చిన్న కందుకూరు గ్రామంలో వెలిసిన శ్రీ కాల భైరవ స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం నాడు చిన్న కందుకూరు గ్రామానికి చేరుకున్న ఆయనకు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు గంగుల అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గంగుల శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శివరామయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మాజీ ఎమ్మెల్సీకి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగులకు కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ అర్చకులు శివరామయ్య ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు గంగుల రామిరెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నర్సింహారెడ్డి ,మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి ,వైకాపా సీనియర్ నాయకులు సింగం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# అగ్నిబాధితులకు అండగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్..

### సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా రూ.20 లక్షల ఆర్థిక సాయం.. మంత్రి చొరవతో మరో రూ.60 లక్షల సహాయానికి దాతల హామీ..



**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్యూరో చీఫ్ జూన్ 26 నంది పత్రిక** ద్రాక్షారామం కూరగాయల మార్కెట్‌లో ఇటీవల సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. ఘటనాస్థలాన్ని సందర్శించి పరిస్థితులను స్వయంగా పరిశీలించిన మంత్రి, బాధితులతో మాట్లాడి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ తరపున రూ.20 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అదేవిధంగా తన చొరవతో పలువురు దాతలు, సేవా సంస్థల ప్రతినిధులతో చర్చించి మరో రూ.60 లక్షల వరకు సహాయం అందేలా హామీలు తీసుకువచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాదం కారణంగా ఉపాధిని కోల్పోయిన వ్యాపారులు తిరిగి తమ వ్యాపారాలను పునఃప్రారంభించే వరకు అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, ప్రభుత్వం, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, దాతల సహకారంతో ప్రతి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంత్రి వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోం నైదియా దేవి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆర్డీవో సరళావతి తదితర అధికారులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.3 కోట్ల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధుల ద్వారా బాధితులకు ప్రభుత్వ సహాయం అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పోలీసు శాఖ తరపున రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. రామచంద్రపురం ప్రాంతానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు, వైద్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, సామాజిక సేవకులు, వ్యాపారవేత్తలు కూడా లక్షల్లో విరాళాలు ప్రకటించి బాధితులకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, జనసేన నాయకుడు పోలిశెట్టి చంద్రశేఖర్, బీజేపీ నాయకుడు దూడల శంకర్ నారాయణతో పాటు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఆపద సమయంలో వెంటనే స్పందించి సహాయం ప్రకటించిన మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, పోలీసు శాఖతో పాటు విరాళాలు ప్రకటించిన దాతలకు మార్కెట్ వర్తక సంఘం నాయకులు సుబ్బరాజు ఆధ్వర్యంలో బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహకారం తమలో కొత్త ఆశతో పాటు ధైర్యాన్ని నింపిందని వారు పేర్కొన్నారు..

# సాగు, త్రాగునీటికి ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 26 నంది పత్రిక** జిల్లాలో సాగు నీరు, త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం కలగకుండా జలవనరుల శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. కాలువలు, డ్రైన్ల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి, నీటి ప్రవాహం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జలవనరుల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ప్రధాన కాలువలు, డ్రైన్లు, నీటి పారుదల వ్యవస్థ నిర్వహణ, వర్షాకాల పరిస్థితులు, సాగు నీటి లభ్యత, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, నరసాపురం పరిధిలోని డ్రైన్లకు సంబంధించిన సమస్యలను అత్యవసర ప్రాతిపదికన గుర్తించి, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కోనాయకోడు, దర్భరేవులకు సంబంధించిన ప్రతిపాదనలను ఆలస్యం చేయకుండా సిద్ధం చేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు. మురుగు కాలువలు, సాగునీటి కాలువల్లో పేరుకుపోతున్న గుర్రపు డెక్క, తూడు, చెత్తాచెదారం, ఇతర అవరోధాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని పేర్కొన్నారు. సాగునీటి పంపిణీతోపాటు త్రాగునీటి వనరుల పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, జలవనరుల శాఖ అధికారులు నీటి సంఘాలతో సమన్వయం చేసుకుంటూ కాలువల నిర్వహణ, మరమ్మతులు, శుభ్రత పనులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నీటి ప్రవాహానికి ఆటంకం కలిగే పరిస్థితులు ఎక్కడా తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా, గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, డ్రైన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. హెచ్. వి. సత్యనారాయణ, ఇరిగేషన్, డ్రైన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెండేళ్ల అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి





### రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పిలుపు
### మౌర్య ఇన్‌లో ఘనంగా కర్నూలు నియోజకవర్గ కూటమి విజయోత్సవ సభ
### రూ.7,000 కోట్లతో రిలయన్స్ ప్లాంట్, త్వరలోనే ఫుడ్ పార్క్, స్టీల్ ప్లాంట్ విస్తరణ
### సి క్యాంప్‌లో హైకోర్టు బెంచ్, నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం ఖాయం

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్ల కాలంలో కర్నూలు నియోజకవర్గ పరిధిలో ఊహించని విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని, ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా పిలుపునిచ్చారు. కూటమి పాలన రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మౌర్య ఇన్‌లోని మంత్రి కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, కర్నూలు నియోజకవర్గంలోని 33 వార్డుల్లో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అయితే, ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతున్నప్పటికీ, దానిని ప్రజల్లోకి ఆశించిన స్థాయిలో తీసుకెళ్లడంలో నాయకులు, కార్యకర్తలు వైఫల్యం చెందుతున్నారని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకనైనా క్షేత్రస్థాయికి వెళ్లి, చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు.

**ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి** ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అబద్ధాలతో ముందు వరుసలో ఉంటారని మంత్రి విమర్శించారు. వారి సోషల్ మీడియా, క్షేత్రస్థాయి దుష్ప్రచారాన్ని కూటమి నాయకులు ఎప్పటికప్పుడు ఖండించి, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో భారీగా పెన్షన్లు అందిస్తున్నామని, ఈ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అలాగే ఎస్ఐఆర్ (ాా×=) విషయంలో నాయకులందరూ అలర్ట్‌గా ఉండాలని, దొంగ ఓట్ల తొలగింపు ప్రక్రియపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించి కష్టపడాలని స్పష్టం చేశారు. కర్నూలుకు భారీగా పెట్టుబడులు.. పారిశ్రామిక ప్రగతిగతంలో ఎన్నడూ లేనివిధంగా కర్నూలు జిల్లాకు భారీగా పెట్టుబడులు తీసుకొస్తున్నట్లు మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. ఇప్పటికే రిలయన్స్ సంస్థ రూ. 7,000 కోట్లతో ప్లాంట్ పనులను చేపట్టిందని తెలిపారు. త్వరలోనే జిల్లాలో మరో భారీ ఫుడ్ పార్క్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నగరంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటయిందని, భవిష్యత్తులో ఈ ప్లాంట్‌ను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. కర్నూలులోని సి క్యాంప్ ప్రభుత్వ క్వార్టర్స్ ప్రాంగణంలో హైకోర్టు బెంచ్ తప్పకుండా ఏర్పాటు చేస్తామని, దీంతో పాటు నూతన కలెక్టరేట్ భవనాన్ని కూడా నిర్మిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**హాజరైన ముఖ్య నాయకులు** ఈ విజయోత్సవ సభలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గీతా మాధురి, బీజేపీ కర్నూలు నియోజకవర్గ అధ్యక్షుడు సూర్య ప్రకాశ్, జనసేన జిల్లా అధ్యక్షుడు సురేష్, కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి అర్షద్, ప్రముఖ నాయకులు పవన్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారి రిత్వికను చంపిన వారిని కఠినంగా శిక్షించాలి.

### కె రామాచారి విశ్వకర్మ...

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 26 నంది పత్రిక** చిన్నారి రిత్వికను చంపిన వారిని కఠినంగా శిక్షించాలని కే రామాచారి విశ్వకర్మ అన్నారు శుక్రవారం నాడు స్థానిక విశ్వరూప నగర్ స్వగృహం నందు పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ పులివెందల నియోజకవర్గం లింగాల మండలం లోపానుతల గ్రామంలో ఇరుగుపొరుగునా జరిగిన చిన్నపాటి ఘర్షణను మనసులో ఉంచుకొని స్వాతి అనే మహిళ రామాచారి సృజన దంపతుల నాలుగు సంవత్సరముల కుమార్తెను నీటి డ్రమ్ములో ముంచి చంపిన స్వాతి అనే మహిళను కఠినంగా శిక్షించాలని రామాచారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా రామాచారి విశ్వకర్మ డిమాండ్ చేశారు





# గౌడ్ సమాజ అభ్యున్నతికి గోపా వేదికగా సేవలు : డాక్టర్ బండి సాయన్న గౌడ్






**కామారెడ్డి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**సభ్యులచేత ప్రమాణం చేయించిన ముఖ్య అతిథి డాక్టర్ బండి సాయన్న గౌడ్**

**కామారెడ్డి జిల్లాలో 5 వేల సభ్యత్వమే లక్ష్యమని ప్రకటించిన నూతన కమిటీ**

**మేధావుల వేదికగా గోపా**

గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సభకు రంగా వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ గౌడ్ సమాజ అభ్యున్నతికి అధికారులు, ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ అందరూ ఒకే వేదికపైకి వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సామాజిక చైతన్యం, రాజకీయ భాగస్వామ్యం పెంపొందించడంలో గోపా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఏర్పాటు ద్వారా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గౌడ్ యువత, విద్యార్థులు, ఉద్యోగులను సంఘటితం చేసి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, కామారెడ్డి ఆర్‌టిఓ ప్రదీప్ గౌడ్, గట్టుపల్లి నరేష్ గౌడ్, ఉప్పునూతల రమేష్ గౌడ్, నిజామాబాద్ గోపా జిల్లా అధ్యక్షులు మెద్దుల వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో 5వేల సభ్యత్వాలను నమోదు చేయడం తమ లక్ష్యమని ప్రకటించారు. సభ్యులందరి సమక్షంలో ఈ క్రింది నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా రంగా వెంకటేశ్వర్ గౌడ్, ప్రధాన సలహాదారుగా ఉప్పునూతల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా లింగాల రాజబాబు గౌడ్, కోశాధికారిగా నడిల్లా యాదగౌడ్, ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజు గౌడ్, అనుగూనూరి కృష్ణ గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబా గౌడ్, జాయింట్ సెక్రటరీలు డాక్టర్ పల్సా హరీష్ గౌడ్, సుదీమ్ కృష్ణ గౌడ్, తిమ్మక్‌పల్లి శివ గౌడ్, సెక్రటరీలు చింతకింది స్వామి గౌడ్, పాతింటి నరేందర్ గౌడ్, బట్టుపల్లి రేణుక గౌడ్, అరుణ గౌడ్, సలహాదారులు బొర్ర రాజు గౌడ్, కొడిపాక నరేందర్ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, కార్యనిర్వాహక సభ్యులు మర్రిపల్లి స్వామి గౌడ్, దేవోళ్ల ఎల్లా గౌడ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న అతిథులు, నాయకులు నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, గౌడ్ సమాజ సేవలో మరింత చురుకుగా పనిచేసి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.




# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జీవీఆర్ కరాటే అకాడమి






అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ పర్యవేక్షణలో శుక్రవారం కాచిగూడ లోని జీవీఆర్ కరాటే అకాడమీ లో నిర్వహించిన కార్యక్రమంలో కరాటే విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు. కరాటే మాస్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి కరాటే విద్యార్థులైన భార్గవసాయి, ప్రణీత్, నైతిక్ రెడ్డి, సంజన, తన్వి, చిన్మయి ప్రియాలతో కలిసి ఈ రికార్డు చేశారు. 36 సెకండ్లలో 6 మంది విద్యార్థుల తలలపై ఉంచిన 26 యాపిల్స్ను చేతితో బ్రేక్ చేసి రికార్డు సృష్టించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ రికార్డు చేసిన గోపాల్ రెడ్డి తో పాటు విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహాలక్ష్మి రామన్ గౌడ్, కన్నె ఉమా రమేష్ యాదవ్, డాక్టర్ ఎ.కృష్ణారెడ్డి, కోట్ల నిరంజన్ రెడ్డి, కరీమ్, అమృతరెడ్డి, గణ సంతోషిణి రెడ్డి, రాజు, సుధాకర్, అనఘ, షైనీ, ద్వైత తదితరులు పాల్గొని రికార్డు గ్రహీతలు అభినందించి సత్కరించారు. జివిఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి తన అసాధారణ కరాటే నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ.. ఆరుగురు విద్యార్థుల తలపై ఉంచిన 26 ఆపిల్స్‌ను కేవలం 36 సెకన్లలో హ్యాండ్ చాప్స్ ద్వారా బ్రేక్ చేసి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సమాజానికి చైతన్యాన్ని కలిగించే సందేశంతో ఈ ప్రపంచ రికార్డును నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కేవలం 36 సెకన్లలో అత్యంత క్రమశిక్షణ, ఏకాగ్రత, భద్రతా ప్రమాణాలతో ఈ విన్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డిని అభినందించారు. ప్రపంచ రికార్డులు కేవలం ప్రతిభను ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని అందించేలా ఉండాలని, ఆ దిశగా డాక్టర్ గోపాల్ రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే ఈ రికార్డులో పాల్గొన్న భార్గవ సాయి, ప్రణీత్, నైతిక్ రెడ్డి, సంజన, తన్వి, చిన్మయి ప్రియ లను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి ధైర్యం, విశ్వాసం, క్రమశిక్షణ ఈ ప్రపంచ రికార్డు విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి, పాల్గొన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు జివిఆర్ కరాటే అకాడమీ బృందానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ప్రపంచ రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, మాజీ కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, వివేక్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎ.కృష్ణా రెడ్డి, నేతాజీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ కోట్ల నిరంజన్ రెడ్డి, జివిఆర్ కరాటే అకాడమీ బ్లాక్ బెల్ట్స్ కరీమ్, అమృత రెడ్డి, గణ సంతోషిణి రెడ్డి, రాజు, సుధాకర్, అనఘ, షైనీ, ద్వైతతో పాటు అకాడమీ విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు, పలువురు ప్రముఖులు పాల్గొని డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి, విద్యార్థులను అభినందించారు. ఈ ప్రపంచ రికార్డు ద్వారా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని జివిఆర్ కరాటే అకాడమీ పిలుపునిచ్చింది.

# నిజాంపేట్ సర్కిల్ లోని డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని సిపిఎం డిమాండ్



**డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

నిజాంపేట్ సర్కిల్ లోని డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బండారి లేఔట్ డివిజన్‌లో, నిజాంపేట్‌బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీల మధ్య ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది.నివాస ప్రాంతాల మధ్యలో చెత్తను డంపింగ్ చేయడం వల్ల తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా పెరుగుతోంది. అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డును ఇతర అనుకూల ప్రదేశానికి తరలించాలి. ప్రస్తుతం ఉన్న ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరచి, పారిశుధ్య చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి. డంపింగ్ యార్డ్ ని ఆనుకొని మహిళా డిగ్రీ కళాశాల నిర్మించారు.

డిగ్రీ కళాశాల ప్రారంభమైంది అడ్మిషన్ అయిదమని అమ్మాయిలు వస్తే డంపింగ్ యార్డ్ ని చూసి భయపడి అడ్మిషన్ కాకుండా తిరిగి వెళ్ళిపోతున్న పరిస్థితి చూస్తున్నం డంపింగ్ యార్డ్ చెత్త మొత్తం మహిళా డిగ్రీ కళాశాలలో ఉన్నట్టే కనబడుతుంది బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్స్ నుండి మొదలుపెడితే మహిళా డిగ్రీ కళాశాల ముందు నుంచి నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ దాకా రోడ్లపైనే చెత్త ఉంటుంది రోడ్ల పైన తిరిగే ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు కాబట్టి వెంటనే అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ని తరలించాలని సిపిఎం పార్టీగా కోరుతున్నాం ప్రజల ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రమైన పర్యావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తోంది డంపింగ్ యార్డ్ ని తరలించకపోతే రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పి.స్వామి, తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల తర్వాత సావర్‌గావ్‌కు బస్సు సౌకర్యం



జుక్కల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ప్రత్యేక చొరవతో జుక్కల్ మండలం సావర్‌గావ్ గ్రామానికి 20 ఏళ్ల తర్వాత కొత్త బస్సు సర్వీస్ ప్రారంభమైంది. బాన్సువాడ డిపోకు చెందిన ఈ బస్సు కండెబలూర్‌సావర్‌గావ్‌విఠల్‌వాడి మార్గంగా కంగ్టి వరకు సేవలు అందించనుంది. ప్రజాపాలనలో భాగంగా ప్రజలకు అందుతున్న ఈ సౌకర్యం పై గ్రామ ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## బీర్కూర్ గ్రామ పరిధిలో విషాద ఛాయలు అలుముకున్నాయి



బీర్కూర్ మండల కేంద్రం పోచారం కాలానికి చెందిన చెందిన షేక్ ఆషామ్ (23) శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు మరణించడంతో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. అనంతరం షేక్ ఆషామ్ స్వగ్రామం బీర్కూర్ కి వెళ్ళి షేక్ ఆషామ్ పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించిన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. షేక్ ఆషామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్న పోచారం భాస్కర్ రెడ్డి. బీర్కూర్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం భాస్కర్ రెడ్డితో ఉన్నారు.

## సర్ ప్రక్రియ పరిశీలించిన బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎంఏ అకీమ్ జల్లపల్లి ఫారంలో



సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని ఎంఏ అకీమ్ జల్లపల్లి పరిశీలించారు. జిల్లపల్లి గ్రామం పట్టణంలోని 5వ వార్డులో పర్యటించిన ఆమె, ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు పంపిణీ చేసి, ఒక కుటుంబానికి సంబంధించిన వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేశారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎంఏ అకీమ్, సామాజిక సేవ, మాజీ సర్పంచ్ షేరు, సజ్జాద్, గ్రామస్తులు, బి ఎల్ ఓ రజియా రెవిన్యూ సిబ్బంది, ముజాహిద్, పండరి తదితరులు పాల్గొన్నారు.

## గిరి నగర్ డివిజన్ లో యస్ ఐ ర్ పై అవగాహన



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గిరి నగర్ డివిజన్ లో యస్ ఐ ర్ ప్రోగ్రాం ని ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్మించారు. ఇందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గిరి నగర్ భాస్కర్ చారి. ఈ సందర్భంగా వారు ప్రజలను కలిసి ఎస్ ఐ ఆర్ గురించి తెలిపి ఓటర్ నమోదు జాబితా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ రాజు, బి ఎల్ ఏ శేఖర్, స్థానికులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి మహిళా శక్తిని గుర్తించిన కాంగ్రెస్ ప్రజా పాలన : మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్

– రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ లో డ్వాక్రా సంఘ మహిళల కు ప్రభుత్వం చీరలు పంచే కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కౌన్సిలర్, సమాఖ్య అధ్యక్షురాలు గూడవరం ఐలయ్య గౌడ్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే మహిళా శక్తిని గుర్తించి మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆత్మగౌరవంతో జీవించాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అండగా తోబుట్టుగా నిలబడ్డాడని, సీఎం రేవంత్ రెడ్డి సంకల్పాన్ని మనం మహిళలందరము విజయవంతం చేయాలని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చీరల పంపిణీలో నాణ్యత అవినీతి జరిగిందని ఇచ్చిన చీరలు ఎవరు కూడా కట్టలేదని గుర్తు చేశారు. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాణ్యమైన చీరలు మహిళలకు అందిస్తూ ఆత్మగౌరవాన్ని పెంచారని, ప్రతి మహిళకు తోబుట్టుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబడి చీరలు అందిస్తున్నారు. మహిళలు స్వయం ఉపాధి తో జీవించాలని ఆర్టీసీ బస్సులకు యజమాన్యురాలుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారని, మహిళలను శక్తివంతులుగా చేయాలని తోబుట్టుగా ముఖ్యమంత్రి సంకల్పమును ప్రతి మహిళా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి పరకాల సత్యలక్ష్మి, డ్వాక్రా సంఘ సభ్యులు గూడ నిర్మల, దూల స్వర్ణలత, యాదమ్మ, లక్ష్మీ, శోభ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు






## సమగ్ర అభివృద్ధికే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక
## వార్డు, జిల్లా సభల నిర్వహణతో సమస్యల గుర్తింపు

నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ మానవీయ కోణంలో పరిష్కరిస్తూ అర్హులైన వారందరికి రాష్ట్ర ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి వికాస్ రాజ్ అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కోటిరెడ్డి లతో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి వికాస్ రాజ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను గుర్తించి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రత్యేక అధికారి, రోడ్లు, భవనాల శాఖ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వికాస్ రాజ్ అన్నారు.

**99 రోజుల యాక్షన్ ప్లాన్..** వార్డు సభల నిర్వహణతో కిందిస్థాయి నుంచి కూడా ప్రజల సమస్యలను గుర్తించడమే కాక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు గురించి ఆయా శాఖల అధికారులు వివరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం రూపొందించి 10 థీములతో కూడిన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతం కావడం జరిగిందని పేర్కొన్నారు. వివిధ శాఖల్లో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును నిరంతర ప్రక్రియగా పేర్కొంటూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. కొన్ని అంశాలలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి శాఖలో ఏమైనా సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాక ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ దోహద పడిందన్నారు. ఈ వర్షాకాలంలో నీరు నిలువ ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి తీసుకున్న కార్యాచరణ ప్రణాళికల పై సైబరాబాదు, మల్కాజిగిరి అడిషనల్ కమీషనర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి ప్రమాదాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు.

**కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ..**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. మార్చి ఆరవ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించామన్నారు. 99 రోజుల షెడ్యూల్ ప్రకారం వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. బాల్యవివాహాలతో బతుకు ఆగం అనే నినాదంతో జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. పోక్సో కేసులను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టామన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అర్రైవ్ అలైవ్ వారోత్సవాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటిని మరమ్మత్తులు చేపట్టడం, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా, సైబెరాబాద్, మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ లు, ఉద్యానవన, క్రీడలు యువజన సర్వీసులు, సంక్షేమ, అటవీ, తదితర శాఖల ఆధ్వర్యంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల గురించి కూడా కలెక్టర్ వివరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేసిన తమ కార్యక్రమాల గురించి పి.పి.టి ద్వారా వివరించారు. తదనంతరం, జిల్లా ప్రత్యేక అధికారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారులందరినీ సమీక్షించి, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమగ్ర సాధన నివేదికలను సంకలనం చేసి సమర్పించాలని అన్ని విభాగాలను ఆదేశించారు. అలాగే ఖచ్చితమైన సమాచారం, విజయ గాథలు, ఉత్తమ పద్ధతులు, ఛాయాచిత్రాలు, ఇతర సహాయక పత్రాలను సమర్పించాలని నొక్కిచెప్పారు. పై అంశాలతో కూడిన సరైన డాక్యుమెంటేషన్తో సమగ్ర నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎక్సైజ్ శాఖలో భారీ బదిలీలు

## 68 మంది అధికారుల స్థానచలనం




తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో పెద్ద ఎత్తున బదిలీలు జరిగాయి. శాఖలోని వివిధ కేడర్లకు చెందిన మొత్తం 68 మంది ఉన్నతాధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రెవెన్యూ (ఎక్సైజ్-1) శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు మూడు వేర్వేరు జీవోలను (+.నా.≡.చీశీ: 372, 373, 374) విడుదల చేశారు. బదిలీ అయిన అధికారులు అందరూ తక్షణమే తమకు కేటాయించిన కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించి, ఆ నివేదికను సమర్పించాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి.హరి కిరణ్ ఆదేశించారు.

**డిప్యూటీ కమిషనర్ల బదిలీలు..** ఈ బదిలీలలో భాగంగా 14 మంది డిప్యూటీ కమిషనర్లకు (డిసి) స్థానచలనం కలిగింది. మెదక్ డీసీగా ఉన్న జె.హరికిషన్ను సైబరాబాద్ కు, నల్గొండ డీసీ ఎ.శ్రీనివాస్ రెడ్డిని గ్రేటర్ హైదరాబాద్ కు బదిలీ చేశారు. రంగారెడ్డి డీసీ పి.దాశరథను టీజీబీసీఎల్ కు, ఖమ్మం డీసీ జి.జనార్ధన్ రెడ్డిని ఆదిలాబాద్కు, టీజీబీసీఎల్ (ఆర్ఆర్-×) లో ఉన్న హెచ్. దాతురాజ్ గౌడ్ ను వరంగల్ డీసీగా నియమించారు. అలాగే నిజామాబాద్ ఏసీగా ఉన్న వి.సోమి రెడ్డికి ప్రమోషన్, బదిలీ పై ఖమ్మం డీసీగా బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ టీజీబీసీఎల్ మేనేజర్ జె.రవి కుమార్ను కరీంనగర్ డీసీగా, ఏసీ (లేబుల్స్) పి.శ్రీధర్ను నిజామాబాద్ డీసీగా, హెడ్క్వార్టర్స్ డీసీ కె.రఘురామ్ను రంగారెడ్డి డీసీగా మార్చారు. హైదరాబాద్ ఏసీగా ఉన్న ఎ.అనిల్ కుమార్ రెడ్డిని జాయింట్ డైరెక్టర్ (ఈస్ట్) గా, ఎస్టీఎఫ్ ఏసీ పి.ప్రణవిని మల్కాజ్గిరి డీసీగా, మహబూబ్నగర్ ఏసీ ఎ.విజయ్ భాస్కర్ రెడ్డిని అక్కడే మహబూబ్నగర్ డీసీగా, బ్రేవరీస్ ఏసీ ఎ.చంద్రయ్యను మెదక్ డీసీగా నియమించగా, ఈస్ట్ జాయింట్ డైరెక్టర్గా ఉన్న సి.వి. శశిధర్ రెడ్డిని నల్గొండ డీసీగా బదిలీ చేశారు.

**అసిస్టెంట్ కమిషనర్ల బదిలీలు..** మరో జీవో ద్వారా 19 మంది అసిస్టెంట్ కమిషనర్లను (ఏసీ) బదిలీ చేశారు. మెదక్ ఎన్ఫోర్స్మెంట్ ఏసీ జి.శ్రీనివాస్ రెడ్డిని సైబరాబాద్ ఎన్ఫోర్స్మెంట్కు, హన్మకొండ-× టీజీబీసీఎల్కు చెందిన కె.రాజ్యలక్ష్మిని ఆదిలాబాద్ ఎన్ఫోర్స్మెంట్కు మార్చారు. సీపీఈ కార్యాలయ ఏసీ జి.శ్రీనివాస్ను మహబూబ్నగర్ ఎన్ఫోర్స్మెంట్కు, హైదరాబాద్-×× డిస్టిలరీస్ ఏసీ డి.శ్రీనివాస్ను గ్రేటర్ హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్కు, ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ ఏసీ జి.గణేష్ను హైదరాబాద్-× డిస్టిలరీస్ ఏసీగా బదిలీ చేశారు. రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఏసీ ఆర్.కిషన్ను ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్కు, హైదరాబాద్ ఎస్టీఎఫ్కు చెందిన కె.ప్రదీప్ రావును మల్కాజ్గిరి ఎన్ఫోర్స్మెంట్కు బదిలీ చేయగా.. హన్మకొండ డీపీఈఓ కె.చంద్రశేఖర్, ఆసిఫాబాద్ డీపీఈఓ బి.జ్యోతి కిరణ్, మల్కాజ్గిరి డీపీఈఓ కె.నవీన్ కుమార్ లను వరుసగా టీజీబీసీఎల్ చీఫ్ మేనేజర్గా, రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఏసీగా, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ ఏసీగా నియమించారు. సికింద్రాబాద్ డీపీఈఓ ఎస్.పంచాక్షరిని టీజీబీసీఎల్ చీఫ్ మేనేజర్గా, ఖమ్మం డీపీఈఓ జి.నాగేందర్ రెడ్డిని డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో ఏసీ గా మార్చారు. సెలవులో ఉన్న విజయ్ చీటిని టీజీబీసీఎల్ చీఫ్ మేనేజర్గా, వరంగల్ (రూరల్) డీపీఈఓ డి.అరుణ్ కుమార్ను నిజామాబాద్ ఎన్ఫోర్స్మెంట్ ఏసీగా, సరూర్నగర్ డీపీఈఓ ఎస్. ఉజ్వల రెడ్డిని నల్గొండ ఎన్ఫోర్స్మెంట్ ఏసీగా, నాగర్కర్నూల్ డీపీఈఓ డి.గాయత్రిని మెదక్ ఎన్ఫోర్స్మెంట్ ఏసీగా నియమించారు. సంగారెడ్డి డీపీఈఓ ఎస్.నవీన్ చంద్రను ఏసీ గా, టీజీబీసీఎల్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావును హైదరాబాద్ సీపీ, ఈ కార్యాలయ ఏసీగా, శంషాబాద్ డీపీఈఓ ఎస్.కృష్ణ ప్రియను హైదరాబాద్-×× డిస్టిలరీస్ ఏసీగా బదిలీ చేశారు.

**ఎక్సైజ్ సూపరింటెండెంట్ల బదిలీలు..** శాఖలో అత్యధికంగా 35 మంది ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఆదిలాబాద్ డీపీఈఓ వై.హిమశ్రీని సిరిసిల్లకు, కరీంనగర్ డీపీఈఓ పి.శ్రీనివాసరావును వరంగల్ అర్బన్కు, జనగామ డీపీఈఓ కె.అనితను సూర్యాపేటకు, వికారాబాద్ డీపీఈఓ కె.విజయ్ భాస్కర్ను హైదరాబాద్కు, భూపాలపల్లి డీపీఈఓ వి.శ్రీనివాస్ను నిర్మల్కు మార్చారు. సూర్యాపేట డీపీఈఓ ఆర్.లక్ష్మా నాయక్ను ఆసిఫాబాద్కు, నల్గొండ డీపీఈఓ బి.సంతోష్ను సిద్దిపేటకు, మేడ్చల్ డీపీఈఓ షేక్ ఫయాజుద్దీన్ను హైదరాబాద్ ఎస్టీఎఫ్ పి అండ్ ఈఎస్గా, నిర్మల్ డీపీఈఓ ఎం.ఎ.రజాక్ను ఎల్.బి.నగర్కు బదిలీ చేశారు. నల్గొండ టీజీబీసీఎల్కు చెందిన ఎన్.అంజి రెడ్డిని జనగామ డీపీఈఓగా, మంచిర్యాల డీపీఈఓ కె.జి. నందగోపాల్ను నిజామాబాద్కు, సిద్దిపేట డీపీఈఓ ఎస్.శ్రీనివాస మూర్తిని పెద్దపల్లికి, మహబూబాబాద్ డీపీఈఓ బి.కిరణ్ను భూపాలపల్లికి, కొత్తగూడెం డీపీఈఓ ఎస్.జనయ్యను ఖమ్మం డీపీఈఓగా నియమించారు. పెద్దపల్లి ఏఈఎస్ ఆర్. తుక్యాను యాదాద్రి డీపీఈఓగా, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ డి.శ్రీనివాస్ రెడ్డిని వికారాబాద్ డీపీఈఓగా, నాచారం యూఎస్ఎల్ డీఓ బి.కనక దుర్గను మహబూబాబాద్ డీపీఈఓగా మార్చారు. మేడ్చల్ ఏపీ అండ్ ఈఎస్ కె.మాధవయ్యను టీజీబీసీఎల్కు, నల్గొండ ఏపీ&ఈఎస్ బి.చాణక్యను మంచిర్యాల డీపీఈఓగా, ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ ఏపీ అండ్ ఈఎస్ కె.తిరుపతిని కరీంనగర్ డీపీఈఓగా, నల్గొండ ఎన్ఫోర్స్మెంట్ ఏపీ అండ్ ఈఎస్ ఎ.కిషన్ను ఆదిలాబాద్ డీపీఈఓగా నియమించారు. వికారాబాద్ ఏపీ అండ్ ఈఎస్ ఎస్.శ్రీనివాస్ రెడ్డిని ప్రతిష్టాత్మక 'ఫ్యూచర్ సిటీ' డీపీఈఓగా నియమించగా, యాదాద్రి ఏపీ అండ్ ఈఎస్ ఎం.విష్ణుమూర్తిని హైదరాబాద్ ఎస్టీఎఫ్ పి, ఈఎస్గా బదిలీ చేశారు. మెదక్ ఎన్ఫోర్స్మెంట్ ఏపీ అండ్ ఈఎస్ కె.శ్రీనివాసరావును సంగారెడ్డికి, రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ ఏపీ అండ్ ఈఎస్ జె.జీవన్ కిరణ్ను సికింద్రాబాద్కు, సంగారెడ్డి ఏపీ అండ్ ఈఎస్ ఎం.మాణెమ్మను వరంగల్ (రూరల్) కు, ఖమ్మం ఏపీ&ఈఎస్ వి.వేణుగోపాల్ రెడ్డిని నాగర్కర్నూల్కు మార్చారు. కరీంనగర్ ఎన్ఫోర్స్మెంట్ ఏపీ అండ్ ఈఎస్ వై.రాధాకృష్ణ రెడ్డిని శేరిలింగంపల్లికి, మల్కాజ్గిరి ఏపీ అండ్ ఈఎస్ బి.ముకు రెడ్డిని కామారెడ్డికి, భూపాలపల్లి ఏపీ అండ్ఈ ఎస్ ఎం.లింగాచారిని వనపర్తికి, జనగామ ఏపీ అండ్ ఈఎస్ ఆర్.ప్రవీణ్ను కుత్బుల్లాపూర్కు బదిలీ చేశారు. కొత్తగూడెం ఏపీ అండ్ ఈఎస్ పి.కరంచంద్ను గద్వాలకు, శంషాబాద్ ఏపీ అండ్ ఈఎస్ ఎ.శ్రీనివాస్ రెడ్డిని కొత్తగూడెంకు, మహబూబ్నగర్ ఏపీ అండ్ ఈఎస్ ఎల్. నరసింహ రెడ్డిని మెదక్కు, కామారెడ్డి ఏపీ అండ్ ఈఎస్ బి.హనుమంత రావును మల్కాజ్గిరి డీపీఈఓగా నియమించారు.

**అదనపు బాధ్యతలు..** ఈ బదిలీల నేపథ్యంలో నల్గొండ డీపీఈఓ పోస్టు ఖాళీ అవ్వడంతో, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నల్గొండ అసిస్టెంట్ కమిషనర్ (ఎన్ఫోర్స్మెంట్) కు ఆ పోస్టు యొక్క పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## మరో నాలుగు చెరువుల పునరుద్దరణ
## 107 కోట్లతో చేపట్టిన హైడ్రా

నగరంలో వరదల కట్టడి, భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీచెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రూ. 107 కోట్ల భారీ వ్యయంతో మరో నాలుగు ప్రముఖ చెరువుల అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ అధికారికంగా ప్రారంభించారు. ఇబ్రహీంపట్నంలోని పెద్ద చెరువు, కాముని చెరువుల వద్ద ఆయన స్వయంగా భూమి పూజ చేసి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హైడ్రా చేపట్టిన ఈ పునరుద్ధరణ జాబితాలో ఇబ్రహీం పెద్ద చెరువు, భగీరథమ్మ చెరువు, కాముని చెరువు, కాప్రా చెరువులు ఉన్నాయి. మొత్తం 311 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఉన్న ఈ నాలుగు చెరువులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. వీటిని కేవలం జలాశయాలుగానే కాకుండా, స్థానికులకు ఆహ్లాదాన్ని పంచే అద్భుతమైన పర్యాటక కేంద్రాలుగా మార్చనున్నారు. ఇందులో భాగంగా చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్లు, ఓపెన్ జిమ్లు, పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు పెద్ద చెరువుల్లో పర్యాటక శాఖ సహకారంతో త్వరలోనే బోటింగ్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# వెనిజువెలా విలయం!

పర్యావరణ విధ్వంసం కూడా భూకంపాలకు కారణమై ఉండొచ్చని నిపుణులు కొందరు అభిప్రాయ పడుతున్నారు. జపాన్ భూకంపాలకు నిలయం. అయితే ఇప్పుడు వెనిజువెలాలో జరిగిన భూకంప విలయం అంతా ఇంతా కాదు. ఏకకాలంలో పలు దేశాల్లో భూకంపాలు ఆందోళనకు గురిచేశాయి. ఇవి మానవులకు హెచ్చరిక కావాలి. వెనెజువెలాలో సంభవించిన రెండు భారీ భూకంపాలు అక్కడి ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. ఒక్క నిమిషం వ్యవధిలో రెండు తీవ్ర భూకంపాలు రావడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇకపోతే లాటిన్ అమెరికా దేశం వెనెజువెలాలో సెకన్ల వ్యవధిలో సంభవించిన రెండు భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ విలయంలో మృతులు అంతకంత కూ పెరుగుతుండగా గల్లంతైన వారి సంఖ్య వేలల్లో ఉండటం విచారకరం. ప్రకృతి ప్రకోపానికి ఇప్పటివరకు 235 మంది బలైనట్లు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. మరో 4300 మంది గాయపడి నట్లు తెలిపింది. భవన శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకున్నట్లు పేర్కొంది. ఈ వరుస భూకంపాల అనంతరం దాదాపు 40వేల మంది జాడ తెలియరాలేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వెనెజువెలా రాజధాని కారకాస్ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయి. అయితే, అత్యంత తీవ్రంగా ప్రభావితమైన లా గువేరాలో మాత్రం పరిస్థితి దయనీయంగా ఉంది. భూకంపం ధాటికి ఈ తీర నగరం అతలాకుతలమైంది. ఇక్కడ 100కు పైగా భవనాలు నేలమట్టమైనట్లు సహాయక చర్యల్లో పాల్గొన్న ఐరాస ప్రతినిధులు వెల్లడించారు. వీటి కింద చిక్కుకున్నవారిని గుర్తించడం కూడా కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. శిథిలాలను తొలగించడానికి చాలా సమయం పడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 250 బహుళ అంతస్తుల భవనాలు పూర్తిగా శిథిలాల దిబ్బగా మారినట్లు తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ వెల్లడించారు. భూకంపం నేపథ్యంలో సామాజిక మాధ్యమాలపై ఉన్న ఆంక్షలను తొలగించాలని ఐరాస ప్రతినిధులు వెనెజువెలా ప్రభుత్వాన్ని కోరారు. సోషల్ మీడియాతో ప్రజలు కీలక సమాచారాన్ని వేగంగా తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వెనెజువెలా పౌరులకు 'ఎక్స్' అందుబాటులోకి వచ్చింది. 2024లో మదురో అధికారంలో ఉన్నప్పుడు ఈ మైక్రోబ్లాగింగ్ సైట్ను నిషేధించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఈ క్లిష్ట సమయంలో వెనెజువెలాను ఆదుకునేందుకు పలు దేశాలు ముందుకు వస్తున్నాయి. 150 మిలియన్ డాలర్ల విలువైన సహాయక సామగ్రిని అందిస్తామని అమెరికా ప్రకటించింది. దీన్ని తరలించేందుకు ఇప్పటికే రెండు యుద్ధ నౌకలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లను సిద్ధం చేసింది. స్పెయిన్,జర్మనీ,ఫ్రాన్స్, స్విట్జర్లాండ్,నెదర్లాండ్, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశాలు కూడా సహాయక సిబ్బంది, వైద్య సిబ్బంది, మానవతా సాయం అందించేందుకు సిద్ధమయ్యాయి. ఈ భూకంపాల ప్రభావం భారత్పై కూడా తీవ్రంగా పడనుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల వాణిజ్యపరంగా ఆదేశంతో పలు ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు దెబ్బతిన్న వెనిజువెలాతో మనకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఇటీవలి కాలంలో వెనెజువెలా నుంచి భారత్ చమురు దిగుమతులను గణనీయంగా పెంచింది. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి నేపథ్యంలో భారత చమురు శుద్ధి సంస్థలు ఇటీవల వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచాయి. ఏప్రిల్, మే నెలల్లో భారత్కు ప్రధాన చమురు సరఫరాదారుల్లో ఒకటిగా వెనెజువెలా ఎదిగింది. ఈ పరిస్థితుల్లో భూకంపం వల్ల అక్కడి ఎగుమతి వ్యవస్థకు అంతరాయం కలిగితే భారత్పై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భూ÷ఔకంపం కారణంగా వెనెజువెలా నౌకాశ్రయాల కార్యకలాపాలు దెబ్బతినడం, విద్యుత్ అంతరాయాలు, రవాణా వ్యవస్థలో సమస్యలు, అత్యవసర ఆంక్షలు అమలులోకి రావడం వల్ల చమురు ట్యాంకర్ల రాకపోకలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. దీంతో సరుకు రవాణా ఖర్చులు, బీమా ప్రీమియంలు, నౌకల నిరీక్షణ వ్యయాలు పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్జీసీ విదేశ్కు వెనెజువెలా చమురు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు ఉన్నాయి. భూకంప ప్రభావం ఎక్కువకాలం కొనసాగితే ఆ పెట్టుబడుల నిర్వహణ, ఉత్పత్తి కార్యకలాపాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే వెనిజువెలా కోలుకుంటేనే మళ్లీ వ్యాపార కార్యకలాపాలు ముమ్మరం కానున్నాయి. అందువల్ల అప్పటి వరకు భారత్ వ్యాపారాలకు దెబ్బగానే భావించాలి.

# ఎల్నినోతో తక్కువ వర్షపాతం
## కేంద్రం తాజా అంచనాలు

ఎల్ నినో ప్రభావం కారణంగా దేశంలో సాధారణం కంటే తక్కువగా వర్షాలు కురిసే 315 జిల్లాలను కేంద్ర వ్యవసాయ శాఖ గుర్తించింది. ఈ జిల్లాలు కలిగిన ఆయా రాష్ట్రాలు తమ అత్యవసర ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించింది. ఈ 315 జిల్లాల్లో 25 శాతం కంటే తక్కువ సాగునీటి వసతి కలిగిన 111 జిల్లాలను అత్యంత ప్రమాదకమైన కేటగిరీగా గుర్తించారు. 25 నుంచి 50 శాతంలోపు సాగునీటి వసతి ఉన్న మరో 76 జిల్లాలను మధ్యస్థ ప్రమాదకర కేటగిరీలో చేర్చగా, 50 శాతం కంటే ఎక్కువ సాగునీటి సౌకర్యం ఉన్న 128 జిల్లాలను సాపేక్షంగా తక్కువ ముప్పు ఉన్న ప్రాంతాలుగా పరిగణించారు. అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న జిల్లాలు ఎక్కువగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్లలో కేంద్రీకృతమై ఉన్నాయి. మిగిలిన జిల్లాలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, బీహార్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. బలహీనమైన రుతుపవనాల ప్రభావాన్ని తట్టుకునేందుకు పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల సాగువైపు రైతులను ప్రోత్సహించాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. పంటల వైవిధ్యం, తేమ సంరక్షణ, సమర్థవంతమైన నీటి యాజమాన్యం వంటి వ్యూహాలను అనుసరించాలని తెలిపింది. చెరువుల మరమ్మతులు, చెక్ డ్యామ్ల పునరుద్ధరణ, కాలువల్లో పూడికతీత, నీటి సంరక్షణ నిర్మాణాల విస్తరణ ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని బలోపేతం చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. మరోవైపు 2026 ద్వితీయార్థంలో ఎల్ నినో తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి వాతావరణ సంస్థ హెచ్చరించింది. 'సౌత్ ఏషియన్ ?÷-లకెమేట్ అవుట్ లుక్ ఫోరం' అంచనాల ప్రకారం భారతదేశంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతంలో కేవలం 90 శాతం మాత్రమే కురిసే అవకాశం ఉంది. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, నీటి ఎద్దడి కారణంగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎల్ నినో వల్ల అనావృష్టి ఏర్పడి ఆహార ద్రవ్యోల్బణం పెరిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

# నేడు వరంగల్లో జాబ్ మేళా
## 5 వేల ఉద్యోగాల భర్తీకి అవకాశం

నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 27న వరంగల్లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్డీసీ) ఆధ్వర్యంలో 'వరంగల్ కౌశల్ మహోత్సవ్' పేరుతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్లోని కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కళాశాల ప్రాంగణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి జాబ్మేళా ప్రారంభం కానుందని, ప్రముఖ ప్రైవేట్ సంస్థలు పాల్గొని సుమారు 5 వేల ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని కోరారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఈ మేళా మంచి అవకాశంగా నిలవనుందని పేరొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం

ప్రజాస్వామ్యంలో ఓటే కీలకం అని బిజెపి నేతలు అన్నారు. ఓటరు జాబితా సవరణ పక్రియ ప్రారంభం కాగా ఎన్యుమరేషన్ పంపిణీ పక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వినయ్భాస్కర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ద్వారా కచ్చితమైన సమాచారంతో కూడిన ఓటరు జాబితా తయారవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించేందుకు తమ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే పార్టీపరంగా బీఎల్ఏలను నియమించామని, వారు బూత్ స్థాయిలో ఓటర్లను కలుస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతంలో మ్యాపింగ్ దాదాపు పూర్తయ్యిందని, హనుమకొండ వంటి పట్టణాల్లో మ్యాపింగ్ కొంత కష్టతరంగా మారిందనే సమాచారం పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్నామన్నారు. కానీ, ఓటరు మ్యాపింగ్ చేసేందుకు ఎన్నికల కమిషన్, బీఎల్వోలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. భారతదేశం ప్రజాస్వామ్యబద్ధంగా నడుస్తున్నదేశమని, ప్రజాస్వామ్యంలో ప్రజలు వారి ప్రతినిధులను ఓటు హకు ద్వారా ఎన్నుకొంటారని, నేడు జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన పక్రియ అని అన్నారు.

# అల్లు సినిమాస్ లో 'నాగబంధం' రెడ్ కార్పెట్ ప్రీమియర్

అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్'. ప్రపంచవ్యాప్తంగా జూలై 3న థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ఒక రోజు ముందే గ్రాండ్ ప్రీమియర్ షోను ఏర్పాటు చేశారు. జూలై 2న రాత్రి 9 గంటల నుంచి హైదరాబాద్ లోని అల్లు అర్జున్ కుటుంబానికి చెందిన 'అల్లు సినిమాస్' డాల్బీ సినిమా థియేటర్ లో ఈ రెడ్ కార్పెట్ ప్రీమియర్ జరగనుంది. ఈ ప్రత్యేక ప్రదర్శన కోసం చిత్రబృందం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అభిషేక్ నామా స్వీయ దర్శకత్వంలో కథ, స్క్రీన్‌ప్లే అందిస్తూ ఈ చిత్రాన్ని రూపొందించారు. 'ఒక పురాణ గాథకు నాంది' అంటూ ప్రచారం చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ, అడ్వెంచర్ అంశాలతో కూడిన ఈ కథాంశం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.లక్ష్మీ ఇరా, దేవాన్ష్ నామా సమర్పణలో వస్తున్న ఈ చిత్రాన్ని కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు సినిమాస్, 7 స్టూడియోస్ కూడా నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్నాయి. ఈ సినిమాకు ప్రైమ్ వీడియో డిజిటల్ స్ట్రీమింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోంది. ఈ ప్రీమియర్ వేడుకతో సినిమాపై అంచనాలను మరింత పెంచేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఈ చిత్రంలో విరాట్ కర్ణ ప్రధాన పాత్రలో నటించగా... నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలు. జగపతిబాబు, మహేశ్ మంజ్రేకర్, మురళి శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.




## దీవానా సినిమా సూపర్బ్ అన్న శ్రీవిష్ణు నేడు ఒకటి కొంటే రెండు టిక్కెట్ల ఆఫర్



టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఇటీవల విడుదలైన చిన్న చిత్రం 'దీవాన' పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సినిమా సక్సెస్ సాధించిన నేపథ్యంలో చిత్రబృందం తాజాగా 'థ్యాంక్యూ మీట్' నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు ప్రేక్షకులకు ఒక బంపర్ ఆఫర్ ప్రకటించి సర్‌ప్రైజ్ చేశారు. 'దీవాన' సినిమా తనకు విపరీతంగా నచ్చేసిందని పేర్కొన్న శ్రీవిష్ణు.. ఈ చిత్రాన్ని మరింత మంది ప్రేక్షకులకు చేరువ చేసేందుకు ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. శనివారం ఈ సినిమా ప్రదర్శితమవుతున్న ప్రతి థియేటర్‌లోనూ, మొదటి 25 టికెట్లకు గానూ ఒకటి కొంటే మరొకటి ఉచితం ఆఫర్‌ను వర్తింపజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ వినూత్న ఆఫర్ వల్ల సినిమాకు మౌత్ పబ్లిసిటీ మరింత పెరిగి, థియేటర్లలో లాంగ్ రన్ లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీవిష్ణు సినిమాపై తనకున్న ఫీలింగ్స్‌ను పంచుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నాతో 'సింగిల్' చిత్రాన్ని నిర్మించిన లేడీ ప్రొడ్యూసర్ విద్య కొప్పినీడి కోరడంతో నిన్న ఈ సినిమా ఫస్ట్ హాఫ్ చూశాను. అయితే ఇంటర్వెల్‌లో వచ్చిన ట్విస్ట్‌కి నాకు ఒక్కసారిగా చిప్ ఎగిరిపోయింది. దాంతో మిగతా పనులన్నీ పక్కన పెట్టేసి మరీ సెకండ్ హాఫ్ కూడా పూర్తిగా చూశాను' అని శ్రీవిష్ణు నవ్వుతూ వెల్లడించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడి ప్రతిభను, నటీనటుల నటనను శ్రీవిష్ణు మనస్ఫూర్తిగా అభినందించారు. దర్శకుడికి ఎంత టాలెంట్ ఉందో, దానికి తగ్గట్టుగానే అద్భుతమైన టెక్నీషియన్స్, ఆర్టిస్ట్‌లు దొరకడం వల్లే సినిమా ఇంత బాగా వచ్చిందని కొనియాడారు.

## టాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 'వందేమాతరం' తనయుడు



టాలీవుడ్‌లో వారసుల రాక కొత్తేమీ కాదు. ఇప్పటికే ఎంతో మంది స్టార్లు, టెక్నీషియన్ల పిల్లలు ఇండస్ట్రీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో యువకుడు చేరాడు. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ కుమారుడు సుస్వర తరంగ్ హీరోగా వెండితెరకు పరిచయం కాబోతున్నాడు.సుస్వర తరంగ్ హీరోగా వీరేష్ కోకా దర్శకత్వంలో ఓ రొమాంటిక్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది. సురవి విజన్స్ బ్యానర్‌పై పి. చక్రధర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు డాలీ క్లాప్ కొట్టగా, గంటా రవితేజ (టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు కుమారుడు) కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ నిర్మాత నల్లమలుపు బుజ్జి చిత్రబృందానికి స్క్రిప్ట్ అందజేశారు. ఈ చిత్రంలో సుస్వర తరంగ్ సరసన దివ్యాని మొండల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎస్. చంద్రశేఖరన్ సినిమాటోగ్రాఫర్‌గా, బిబిన్ అశోక్ సంగీత దర్శకుడిగా, నిరంజన్ దేవరమానే ఎడిటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ నెల 29 నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. తండ్రిలాగే తనయుడు కూడా ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకుంటాడో లేదో చూడాలి.





## మర్డర్ మిస్టరీలో తత్వం మూవీ

మర్డర్ మిస్టరీ జానర్‌లో.. ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ ఇచ్చేందుకు సిద్ధమవుతోన్న చిత్రం 'తత్వం'. దినేష్ తేజ్, దష్విక.కె హీరోహీరోయిన్లుగా నటిస్తోన్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో వంశీ సీమకుర్తి, శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటూ.. సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. సైతాన్ సంతానమే గ్రహణం రోజు పుట్టి సైకోలుగా ప్రవర్తిస్తుంటారనే పాయింట్‌ని బేస్ చేసుకుని, ఈ సినిమా రూపుదిద్దుకున్నట్లుగా ట్రైలర్‌లో చూపించారు. అలాంటి టైమ్‌లో పుట్టిన ఓ వ్యక్తి చేసే హత్యల చుట్టూ కథని నడిపిస్తూ.. నిజంగా ఆ హత్యలను ఆ వ్యక్తే చేస్తున్నాడా? లేదంటే వేరే ఎవరైనా చేయిస్తున్నారా? అనే క్యూరియాసిటీని పెంచేలా ఈ ట్రైలర్‌ని కట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది.




## కుమార్తె అవంతిక పెళ్లి... ఖుష్బూ భావోద్వేగ పోస్ట్



ప్రముఖ నటి, బీజేపీ నేత ఖుష్బూ సుందర్ ఇంట పెళ్లి బాజాలు మోగడం తెలిసిందే. ఖుష్బూ కుమార్తె అవంతిక సుందర్‌కు శ్రావణ్ శ్రీనివాసన్‌తో వివాహం జరిగింది. ఈ సంతోషకరమైన వార్తను పంచుకుంటూ ఖుష్బూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సుదీర్ఘమైన, భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆనందంతో తమ కళ్లు చెమర్చాయని, ఇది తమ జీవితంలో మర్చిపోలేని మధుర క్షణమని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. "ఈ సమయంలో ఆనందంతో మాకు మాటలు రావడం లేదు. తల్లిదండ్రులుగా, కుటుంబమే మాకు సర్వస్వం. పెళ్లిళ్లు స్వర్గంలో నిశ్చయమవుతాయని మేము నమ్ముతాం. మా ప్రియ కుమార్తె అవంతిక సుందర్‌కు, శ్రావణ్ శ్రీనివాసన్‌కు 2026 జూన్ 25న వివాహం జరిగిందని తెలియజేస్తున్నాం" అని ఆమె పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల ప్రేమ, ఆప్యాయతల మధ్య ఈ వివాహ వేడుక జరిగిందని, అందరి ఆత్మీయత ఈ వేడుకను ఎంతో మ్యాజికల్‌గా మార్చిందని ఖుష్బూ వివరించారు. ఇది చాలా కొద్దిమందితో, నిరాడంబరంగా జరుపుకున్న వేడుక అని, తమ పిల్లలు కోరుకున్నట్టే ఈ పెళ్లిని జరిపించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. "అవంతిక, శ్రావణ్ తమ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ తరుణంలో, వారిద్దరూ సంతోషంగా, అన్యోన్యంగా జీవించాలని కోరుకుంటూ మీ అందరి ప్రేమ, ఆశీస్సులు కావాలని కోరుతున్నాను. ఎంతో ప్రేమ, గర్వంతో మా నూతన వధూవరులు అవంతిక, శ్రావణ్‌ను మీకు పరిచయం చేస్తున్నాం" అంటూ ఆమె తన పోస్ట్‌ను ముగించారు.



# మరో మూడు నెలల్లో వారణాసి పూర్తి

### ముఖ్యమైన షూటింగ్ పూర్తి ఇచేశామన్న జక్కన్న



మహేశ్ బాబు, ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ 'వారణాసి' సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సినీ అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతోంది. ఈ చిత్ర షూటింగ్ మరో నాలుగు నెలల్లో, అంటే ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ మొదటి వారానికల్లా పూర్తిగా ముగియనుందని దర్శకుడు రాజమౌళి స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన 'అన్సీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫెస్టివల్'లో పాల్గొన్న ఆయన ఒక అంతర్జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోయే భారీ యాక్షన్ సీక్వెన్స్‌ల చిత్రీకరణతో పాటు వారణాసిలోని ముఖ్యమైన భాగాల షూటింగ్ కూడా ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం కేవలం కథను అనుసంధానం చేసే చిన్న చిన్న సన్నివేశాలను మాత్రమే తెరకెక్కిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇక ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని ఐమాక్స్ ఫార్మాట్‌లో రూపొందించడంపై రాజమౌళి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ కథ ఐమాక్స్ స్క్రీన్‌పై చూస్తేనే అద్భుతమైన అనుభూతిని ఇస్తుందని తాము ముందుగానే భావించామని, అయితే ఈ ఫార్మాట్ కోసం కథలో ఎలాంటి ప్రధాన మార్పులు చేయలేదని కేవలం సాంకేతిక పరమైన సర్దుబాట్లు మాత్రమే చేశామని తెలిపారు. సాధారణంగా మన కళ్లు సినిమా స్కోప్ ఫార్మాట్‌కు అలవాటు పడ్డాయని, అందువల్ల అటు ఐమాక్స్, ఇటు సినిమా స్కోప్ రెండింటికీ సరిపోయేలా 'అనోమార్ఫిక్ ఫ్రేమింగ్' పద్ధతిని ఉపయోగించి దృశ్యాలను చిత్రీకరించినట్లు వివరించారు. దీనికోసం ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ, ఆ తర్వాత పని చాలా సులభంగా సాగిపోయిందని జక్కన్న చెప్పుకొచ్చారు. ఇక గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది.

## రణాబాలి షూటింగ్‌లో విజయ్ గొంతెమ్మ కోర్కెలు

### సోషల్ మీడియా అసత్య ప్రచారాలను తిప్పికొట్టిన నిర్మాత




టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆయన నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'రణబాలి'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఇటీవల ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్‌గా మారాయి. 'రణబాలి' చిత్రీకరణ సమయంలో విజయ్ దేవరకొండ ఐదు కారవాన్లు ఏర్పాటు చేయాలని కోరారని, తన వెంట పెద్ద సంఖ్యలో అసిస్టెంట్లు ఉండాలని డిమాండ్ చేశారనే ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ వార్తలు అభిమానుల్లో చర్చకు దారితీశాయి. ఈ ప్రచారంపై ఇప్పటికే విజయ్ దేవరకొండ బృందం స్పందించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేసింది. హీరోపై కావాలనే తప్పుడు ప్రచారం జరుగుతోందని పేర్కొంది. అసత్య కథనాలను ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని విజయ్ టీమ్ హెచ్చరించింది. తాజాగా ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి కూడా స్పందించారు. షూటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, విజయ్ దేవరకొండ నుంచి అసాధారణమైన డిమాండ్లు ఏవీ రాలేదని ఆయన స్పష్టం చేశారు. విజయ్ ఎప్పుడూ పనిపట్ల నిబద్ధతతో వ్యవహరిస్తారని, సమయపాలనకు ప్రాధాన్యం ఇస్తారని నిర్మాత తెలిపారు. ఆయనపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. ఇక 'రణబాలి' సినిమా విషయానికి వస్తే, ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్నారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'రణబాలి' చిత్రీకరణ దాదాపు 90 శాతం పూర్తయింది. మిగిలిన భాగాన్ని వేగంగా పూర్తి చేసి సినిమాను సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

### మా ఇంటి బంగారం కోసం సమంతను ఒప్పించా: రాజ్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. విడుదలైన తొలి వారం రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించిన ఈ సినిమా ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విజయాన్ని సెలబ్రేట్ చేసేందుకు హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నిర్మాత, దర్శకుడు రాజ్ నిడిమోరు చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమంత వ్యక్తిగత జీవితం, కెరీర్, ఈ సినిమా ప్రయాణం గురించి ఆయన పంచుకున్న విషయాలు అందరినీ భావోద్వేగానికి గురిచేశాయి. మేము ఎన్నో హిందీ ప్రాజెక్టులు చేశాం. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'స్త్రీ' వంటి ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా బ్లాక్‌బస్టర్లుగా నిలిచాయి. కానీ 'మా ఇంటి బంగారం' ఇచ్చిన తృప్తి మాత్రం పూర్తిగా భిన్నం. ఈ సినిమా నాకు గుండెకు చాలా దగ్గరైంది. తెలుగు ప్రేక్షకులు చూపించిన ప్రేమ, ఆదరణ నాకు జీవితాంతం గుర్తుండిపోతుంది' అని రాజ్ చెప్పారు. సినిమా నిర్మాణ సమయంలో ఎదురైన సవాళ్లను గుర్తు చేసుకున్న రాజ్, ఒక ఆసక్తికర విషయాన్ని కూడా వెల్లడించారు. ఈ సినిమా ప్రారంభమైన సమయంలో సమంత వ్యక్తిగత జీవితం, ఆరోగ్యంపై బయట ఎన్నో రకాల ప్రచారాలు జరిగాయి. ఆ సమయంలో ఆమె సినిమాలకు దూరంగా ఉండాలనే ఆలోచనలో ఉండేది. నిజానికి ఇక సినిమాలు చేయకూడదని కూడా అనుకుంది. అయితే కనీసం ఈ ఒక్క సినిమా అయినా చేయాలని నేనే బలవంతం చేసి ఒప్పించాను అని రాజ్ వెల్లడించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com